నవతెలంగాణ
నిజామాబాద్-కామారెడ్డి
1
గురువారం ఫిబ్రవరి 01, 2024 www.navatelangana.com

14వ విడత ఉపాధిహామీ ప్రజావేదిక



నవతెలంగాణ-జుక్కల్

మండలంలోని 30 గ్రామ పంచాయతీల్లో 2023-24 సంవత్సరంలో నిర్వహించిన పనులకు గానూ బుధవారం మండల కేంద్రంలో ప్రజావేదిక సోషల్ ఆడిట్ ఎంపిడివో నరేష్ అధ్యక్షతన ఏపీవో తులసీరాం నిర్వహించారు. మండలంలోని గ్రామాలలో గత కొన్ని రోజులుగా ఇంటింటికి కూలీతో నేరుగా సర్వేలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎంపిడివో నరేష్ మాట్లాడుతూ.. మండలంలో మొత్తం 420 పనులను గుర్తించగా.. మొత్తం వ్యయం 26కోట్ల 25 లక్షల 7232 రూపాయలు వెచ్చించినట్టు, మొత్తం మెటీరియల్ పేమెంట్ చేసినట్టు వివరించారు. కార్యక్రమంలో జిల్లా డిఆర్డీఏ పీడి సాయన్న, ఎంపివో, ఉపాధిహామీ ఏపీవో, ఈసీ స్వామి, టీఏ రమేష్, రవీందర్, ఆశోక్, అడిట్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సర్పంచుల సేవలు అభినందనీయం



నవతెలంగాణ-వర్ని

మండలంలోని చందూర్ గ్రామ పంచాయతీ పాలకవర్గానికి గ్రామ కులసంఘాల పెద్దల ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన పలువురు పెద్దలు మాట్లాడుతూ.. సర్పంచ్ సాయరెడ్డి, ఉపసర్పంచ్, వార్డ్ సభ్యులు గ్రామ సేవకులుగా పనిచేశారని గుర్తు చేశారు. సర్పంచ్ సాయరెడ్డి వ్యక్తిగతంగా గ్రామ యువకులకు, వృద్ధులకు సేవలు అందించారని, ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మెరుగైన వసతులు అందేలా కృషి చేశారని ఎంపీడీవో నీలావతి తెలిపారు. కార్యక్రమంలో గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు
పకడ్బందీ చర్యలు

- రోడ్డు భద్రతా కమిటీ సమావేశంలో కలెక్టర్ వెల్లడి

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు సంబంధిత అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో బుధవారం కలెక్టర్ అధ్యక్షతన రోడ్డు భద్రతా జిల్లా కమిటీ సమావేశం జరిగింది. పోలీస్, రవాణా, ఆర్‌అండ్‌బీ, పంచాయతీ రాజ్, రెవెన్యూ, జాతీయ రహదారుల సంస్థ, జిల్లా వైద్యారోగ్య శాఖ, ఆర్టీసీ తదితర శాఖల అధికారులు పాల్గొని రోడ్డు ప్రమాదాలపై చర్చించారు. ప్రమాదాల తీవ్రత గురించి పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ తెలుపుతూ, గడిచిన 2023 సంవత్సరంలో జిల్లాలో 767 రోడ్డు ప్రమాద ఘటనలు చోటుచేసుకుని 337 మంది మరణించారని, 203 మంది తీవ్రంగా గాయపడ్డారని వివరించారు. 2022 సంవత్సరంలో 674 రోడ్డు ప్రమాద సంఘటనల్లో 340 మంది మృత్యువాత పడ్డారని అన్నారు. అత్యధికంగా డిచ్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు మాట్లాడుతూ.. జిల్లా మీదుగా నాలుగు ప్రధాన జాతీయ రహదారులు వెళ్తుండడం వల్ల నేషనల్ హైవేలపై తరుచూ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని అన్నారు. ప్రమాదాలకు ఆస్కారం లేకుండా అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, ఎంతో విలువైన నిండు ప్రాణాలు కాపాడేందుకు అధికారులు అంకిత భావంతో కృషి చేయాలని హితవు పలికారు. ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న ప్రదేశాలను బ్లాక్ స్పాట్లుగా పరిగణిస్తూ, యాక్సిడెంట్లకు దారితీస్తున్న కారణాలను గుర్తించాలన్నారు. పోలీస్, ఆర్‌అండ్‌బీ, రోడ్ ట్రాన్స్‌పోర్ట్ తదితర శాఖలు సమన్వయంతో పనిచేస్తూ ప్రమాదాలను నివారించాలన్నారు. ప్రమాదాలకు ఆస్కారం ఉన్న మూలమలుపులు, కల్వర్టులు, ఎత్తుపల్లాలు, రోడ్డు నిర్మాణం సరిగా లేకపోవడం వంటి వాటిని సరి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రమాదాలకు ఆస్కారం ఉన్న ప్రాంతాల్లో వాహనదారులను అప్రమత్తం చేసేలా సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. ఆర్టీసీ డ్రైవర్లు సహా, ఇతర ప్రైవేట్ వాహనాల ఆపరేటర్లకు రోడ్డు భద్రతా చర్యలు విధిగా పాటించేలా నిబంధనల పట్ల స్పష్టమైన అవగాహన కల్పించేందుకు విస్తృత చర్యలు చేపట్టాలన్నారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంతో పాటు ఇతర పట్టణాల్లోనూ ముఖ్య కూడళ్ల, ప్రధాన మార్గాల్లో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా, ప్రమాదాలు జరుగకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. డివైడర్లు, ఐలాండ్ ల వల్ల ఎక్కడైనా సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయా అన్నది గుర్తించాలన్నారు. ఈ సమావేశంలో పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్, అదనపు కలెక్టర్ పి.యాదిరెడ్డి, నగరపాలక సంస్థ కమిషనర్ ఎం.మకరందు, అదనపు డీసీపీ జయరాం, ట్రైనీ ఐ.పీ.ఎస్ చైతన్య, ఆర్డీఓలు రాజేంద్రకుమార్, రాజాగౌడ్, వినోద్ కుమార్, పంచాయతీరాజ్ అధికారులు బావన్న, శంకర్, ట్రాన్స్కో ఎస్.ఈ రవీందర్, ట్రాఫిక్ ఏ.సీ.పీ నారాయణ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శిరస్త్రాణం ధరించాల్సిన ఆవశ్యకతను వివరిస్తూ, పలువురు ద్విచక్ర వాహనదారులకు రవాణాశాఖ ఆధ్వర్యంలో జిల్లా ఉన్నతాధికారుల చేతుల మీదుగా హెల్మెట్‌లు పంపిణీ చేశారు.


హెల్మెట్ గురించి వివరిస్తున్న అధికారులు

16న దేశవ్యాప్త కార్మిక సమ్మె

- గ్రామీణ భారత్ బంద్‌ను జయప్రదం చేద్దాం
- తెలంగాణ ఆశావర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా ప్రధాన కార్యదర్శి నూర్జహాన్

నవతెలంగాణ-కంఠేశ్వర్

ఫిబ్రవరి 16న ఆశాలకు కనీస వేతనం రూ.26,000 చెల్లించాలని దేశవ్యాప్తంగా కార్మిక సమ్మె గ్రామీణ భారత్ బంద్‌ను జయప్రదం చేద్దామని తెలంగాణ ఆశావర్కర్స్ యూనియన్ సిఐటియు జిల్లా అధ్యక్షురాలు నూర్జహాన్ పిలుపునిచ్చారు. ఈ మేరకు బుధవారం నిజామాబాద్ కార్యాలయంలో ఆశావర్కర్ల విస్తృత సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా అధ్యక్షురాలు నూర్జహాన్ మాట్లాడుతూ.. కేంద్ర బిజెపి కార్పొరేట్, మతతత్వ విధానాలను ధిక్కరిస్తూ ప్రతిఘటనకు పూనుకోవాలని, కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలపై ఛార్జిషీట్ ప్రకటిస్తూ లక్షలాది కుటుంబాలను ఇంటింటికీ వెళ్ళి క్యాంపెయిన్ చేయాలని, తెలంగాణ రాష్ట్రంలో 2024 ఫిబ్రవరి 16న కార్మిక సమ్మె గ్రామీణ భారత్ బంద్‌ను జయప్రదం చేయాలని సీఐటీయూ సైతం ఈ సమ్మెలో పాల్గొంటుందన్నారు. కేంద్రం బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 10 సంవత్సరాలు పూర్తయిందని, కానీ ఆశావర్కర్ల సమస్యలు ఏ ఒక్కటీ పరిష్కారం చేయలేదన్నారు. పనిని బట్టి పారితోషికాల పద్ధతిని రద్దు చేయాలని, కనీస వేతనం, పిఎఫ్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత కల్పించాలని, పనిభారం తదితర సమస్యలు పరిష్కరించాలని కోరినా కేంద్ర ప్రభుత్వం ఆశాల సమస్యలు నేటికీ పరిష్కారం చేయలేదన్నారు. సమావేశం అనంతరం డిఎంహెచ్‌ఓకు సమ్మె నోటీసును అందజేశారు. కార్యక్రమంలో జిల్లా కోశాధికారి రేణుక, జిల్లా ఉపాధ్యక్షులు సుకన్య ఇంద్ర, ఆసియా పద్మ, సరిత, విజయ, గంగామణి, సులోచన, లలిత, కవిత, సరోజ విజయ, అనురాధ, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న నూర్జహాన్

మున్సిపల్ కార్మికుల వేతనాలు ప్రతినెలా వచ్చేలా చూస్తాం

- వచ్చే వేసవిలో కామారెడ్డిలో నీటి కొరత లేకుండా ప్రణాళిక సిద్ధం చేసుకోవాలి
- కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణరెడ్డి

నవతెలంగాణ-కామారెడ్డి

కామారెడ్డి మున్సిపల్ పారిశుధ్య కార్మికుల వేతనాలు ఇతర సమస్యల పరిష్కరించాలని కోరుతూ మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. దీంతో ఎమ్మెల్యే స్థానికంగా లేకపోవడంతో కార్మికులతో ఫోన్‌లో బుధవారం మీ సమస్యలపై మాట్లాడతానని చెప్పడంతో బుధవారం ఉదయం తిరిగి మున్సిపల్ కార్మికులు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్దకు చేరుకున్నారు. సమస్యలను విన్నవించారు. దీంతో ఎమ్మెల్యే వెంటనే స్పందించి మున్సిపల్ కమిషనర్ దేవేందర్‌ను, అధికారులను క్యాంపు కార్యాలయానికి పిలిపించుకొని చర్చించారు. ఈ సమావేశం అనంతరం ఎమ్మెల్యే మున్సిపల్ కార్మికులతో మాట్లాడుతూ.. మీ సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తానని హామీనిచ్చారు.


మాట్లాడుతున్న ఎమ్మెల్యే

పాలకవర్గాలకు సన్మానం



మద్నూర్ పాలకవర్గానికి సన్మానం

నవతెలంగాణ-మద్నూర్/రెంజల్/రాజంపేట్

మండల కేంద్ర మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పదవీకాలం ముగుస్తున్న నేపథ్యంలో బుధవారం గ్రామ పంచాయతీలో స్థానిక సర్పంచ్ సూర్యకాంత్, ఉపసర్పంచ్ విట్టల్‌ను పంచాయతీ కార్యదర్శి సందీప్‌కుమార్ శాలువాతో సన్మానించారు. అదేవిధంగా వార్డు సభ్యులను గ్రామపంచాయతీ అధికారులు సన్మానించారు. మద్నూర్ గ్రామాభివృద్ధికి సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు కృషి చేశారని ప్రశంసించారు. కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ చంద్రకాంత్, బిల్ కలెక్టర్, అటెండర్ జాకీర్, వార్డ్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

రెంజల్ : మండలంలోని వీరన్నగుట్ట గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో పాలకవర్గ సభ్యులకు ఘనంగా సన్మానించినట్టు గ్రామ కార్యదర్శి జి.రాజు పేర్కొన్నారు. ఈనెల 31 వరకు పంచాయతీ సర్పంచుల పదవీకాలం ముగియడంతో వారికి ఘనంగా శాలువాను కప్పి పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బైండ్ల రాజు, ఉప సర్పంచ్ ఇమ్రాన్, సాయిబాబా, గజం స్వామి, పత్తి శ్రీకాంత్, కావలి పద్మ, ఎ.శ్యామల, షకీరా బేగం, రుకియా బేగం, జాబిన్ సుల్తానా, మల్లేశ్వరి, ఎంపిటిసి గంగాలతా భూమేష్, గ్రామ కార్యదర్శి రాజు, బాబా సాయిలు తదితరులు పాల్గొన్నారు.

రాజంపేట్ : మండలంలోని అరేపల్లి పంచాయతీ పాలకవర్గం బుధవారంతో ముగిసింది. ఈ సందర్భంగా గ్రామ పాలకవర్గాన్ని గ్రామ పంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శి ప్రశాంత్ పాలకవర్గాన్ని సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 5 సంవత్సరకాలంగా గ్రామ అభివృద్ధి కోసం కృషి చేసిన సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.


రాజంపేట్ : ఆరేపల్లి పాలకవర్గానికి సన్మానం

ఎమ్మెల్యేను సన్మానించిన ముదిరాజ్‌లు

నవతెలంగాణ-నాగిరెడ్డిపేట్

పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించడానికి నాగిరెడ్డిపేట్ మండలానికి వచ్చిన ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్‌ను బుధవారం వెంకపల్లి గ్రామంలో ముదిరాజ్ సోదరులు ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్‌ను శాలువాతో సన్మానించారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో నాగిరెడ్డిపేట్ ముదిరాజ్ మండల ప్రెసిడెంట్ బుర్రి కిష్టయ్య, మాజీ సర్పంచ్ బోయిన విట్టల్, ముదిరాజ్ సోదరులు శేఖర్, హనుమాన్లు, సాయికుమార్, మన్నె వెంకటి మల్లేశం, పల్లెకుమార్ సూరి తదితరులున్నారు.

రాష్ట్రస్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీలకు విద్యార్థులు

నవతెలంగాణ-బోధన్

సాలూర మండలంలోని సాలూర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు హనుమంతు, రిహాన్ రాష్ట్రస్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీలకు ఎంపికయ్యారు. ఫిబ్రవరి మూడో తేదీన కరీంనగర్ జిల్లాలో నిర్వహించే రాష్ట్రస్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీలలో వారు పాల్గొంటారని పీడీ సంగీతరావు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో హెచ్‌ఎం మంజుషా విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సమయానికి రాని బస్సులు

- విద్యార్థులకు ఇబ్బందులు

నవతెలంగాణ-మద్నూర్

మండల కేంద్రం నుంచి బాన్సువాడ వెళ్లే ఆర్టీసీ బస్సులు సమయపాలన పాటించకపోవడంతో విద్యార్థులు చదువుకు దూరమవుతున్నారు. మేనూర్ ఆదర్శ పాఠశాలలో చదువుకునే విద్యార్థులు ఉదయం పూట బస్సులు సరైన సమయంలో రాకపోవడంతో ఓ క్లాస్ కోల్పోతున్నామని ఆ పాఠశాల విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం మద్నూర్ బస్టాండ్‌లో మేనూర్ ఆదర్శ పాఠశాలలో చదివే 50 నుంచి 60 మంది విద్యార్థులు గంటల తరబడి బస్సు కోసం పడిగాపులు కాశారు. దెగ్లూర్ నుంచి బాన్సువాడకు వెళ్లే బస్సు 9:45 నిమిషాలకు వచ్చింది.

ఇక్కడి నుంచి మేనూర్ వరకు వెళ్లే సరికి బస్సు 10 గంటలు దాటిపో యింది. విద్యార్థులకు ప్రతిరోజు ఉదయం 9:10 గంటలకు చేరుకోవలసి ఉండగా గంట ఆలస్యంగా విద్యార్థులు ప్రతిరోజు పాఠశాలకు చేరుకోవడంతో ప్రతిరోజు ఫస్ట్ క్లాసును కోల్పోవలసి వస్తుందని విద్యార్థులు నవతెలంగాణ ఎదుట వాపోయారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి సరైన సమయానికి బస్సులు నడిపేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



బస్సులు రాకపోవడంతో ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- పశుసంవర్ధక శాఖ అధికారి సింహారావు

నవతెలంగాణ-సదాశివనగర్

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, పశువులను సంరక్షించుకునేందుకు విధిగా టీకాలు వేయించాలని పశుసంవర్ధక శాఖ జిల్లా అధికారి సింహారావు అన్నారు. బుధవారం మండలంలోని ఆమర్లబండ గ్రామంలో పశువైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాడి పశువులపై రైతులు తగిన జాగ్రత్తలు వహించాలని, అధిక పాల దిగుబడికి మేతతో పాటు మిశ్రమ దాణా అదనంగా ఇవ్వాలని సూచించారు. గర్భకోశ, ఎదకు రాని పశువులను పరిశీలించి తగు సూచనలు చేశారు. పశుసంవర్ధక అధికారులు గ్రామాలను క్రమం తప్పకుండా వెళ్లి పశువులను పర్యవేక్షించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ లత, గణ అభివృద్ధి అధికారి మాజిద్, ఏడీ సంజీవ్ కుమార్, మండల పశుసంవర్ధక అధికారి రాథోడ్ రమేష్, పశుగణాంక అధికారి జుగల్ కిషోర్ వైద్య సిబ్బంది, రైతులు హాజరయ్యారు.


పశువులకు టీకాలు వేస్తున్న వైద్యసిబ్బంది

సహకార సంఘాన్ని పరిశీలించిన డీసీఓ


సమావేశంలో పాల్గొన్న పలువురు

నవతెలంగాణ-పొతంగల్

మండల కేంద్రంలోని సహకార సంఘాన్ని డీసీఓ శ్రీనివాసరావు బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ.. తనవంతు సహకారం అందించి అక్రమాలకు పాల్పడ్డవారిపై చట్టరీత్యా చర్యలుంటాయని చెప్పారు. కార్యక్రమంలో పవన్‌కుమార్, మాజీ ఉపాధ్యక్షుడు రవీందర్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, మురారిరెడ్డి, కె.శంకర్, మాజీ జెడ్పీటీసీ, ఎంపీపీ గంట్ల విఠల్, జి. గంగాధర్, లక్ష్మణ్, మాధవ్‌రావు, పీరాజీ, దిలీప్‌కుమార్, గంగారాం పాల్గొన్నారు.

బోరు మోటర్ ప్రారంభం

నవతెలంగాణ-రామారెడ్డి

మండలంలోని కన్నాపూర్‌లో శ్మశాన వాటికలో సర్పంచ్ రాజనర్సు, ఉపసర్పంచ్ అంజిల్‌రెడ్డి, పాలకవర్గ సభ్యులతో కలిసి బోరుమోటర్‌ను బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామ పంచాయతీ నిధుల నుంచి బోరు మోటారును ప్రారంభించామని తెలిపారు. కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



హైదరాబాద్‌కు నూతన స్టాఫ్ నర్సులు

నవతెలంగాణ-కామారెడ్డి

జిల్లాలో నూతనంగా స్టాఫ్ నర్సులుగా ఎంపికైన వారిని ఆర్టిసి బస్సులో హైదరాబాద్‌కు పంపించారు. కామారెడ్డి జిల్లాలో నూతనంగా టిఎస్‌పిఎస్‌సి ద్వారా ఎంపికైన 176 మంది స్టాఫ్ నర్సులను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో నాలుగు ఆర్టీసీ బస్సుల ద్వారా హైదరాబాద్ ఎల్బీ స్టేడియంకు పంపామని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.లక్ష్మణ్ సింగ్ తెలిపారు. బుధవారం కామారెడ్డి నుంచి రెండు బస్సులు, బాన్సువాడ, బిచ్కుంద నుంచి ఒక్కో బస్సును లయజన్ ఆఫీసర్, ఆరోగ్యశాఖ సిబ్బంది సహకారంతో తీసుకెళ్లారని పేర్కొన్నారు. ప్రతి బస్సులో పోలీస్ కానిస్టేబుల్ వెళ్ళినట్లు ఆయన తెలిపారు. నూతనంగా ఎంపికైన స్టాఫ్‌నర్సులు ఎల్బి స్టేడియంలో జరిగే కార్యక్రమంలో ముఖ్యమంత్రి చేతుల మీదుగా నియామక పత్రాలు అందుకుంటారని లక్ష్మణ్‌సింగ్ తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్‌ఓ చంద్రశేఖర్, శోభారాణి, శిరీష, మోహన్, ప్రోగ్రాం అధికారులు అనిల్‌కుమార్, రాధికారాణి, వేణుగోపాల్, 20 మంది వైద్యారోగ్య శాఖ అధికారులు పాల్గొన్నారు.



నర్సింగ్ ఆఫీసర్స్‌గా కామారెడ్డి అభ్యర్థులు..

కామారెడ్డి జిల్లా లింగాపూర్ గ్రామానికి చెందిన రవికుమార్, భవానీపేట్‌కు చెందిన మెర్గు వెంకటేష్, అడ్లూరు గ్రామానికి చెందిన శ్రావణ్, దోమకొండ గ్రామానికి చెందిన విజయ్ కుమార్, ముత్యంపేట గ్రామానికి చెందిన స్వామి ఎంపికయ్యారు. బుధవారం ఎల్బీ స్టేడియంలో జరిగిన సభలో సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా జిల్లా ఆఫీసర్స్‌గా నియామకపత్రాలను అందుకున్నారు. ప్రభుత్వ ఉద్యోగం సాధించడంతో తల్లిదండ్రుల కలలను నిజం చేయడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. ప్రభుత్వ వైద్య వ్యవస్థను బలోపేతం చేస్తామని, ప్రభుత్వ వైద్య వ్యవస్థపై మరింత నమ్మకాన్ని పెంచుతామని ఈ సందర్భంగా వారు తెలిపారు.

వీరాంజనేయస్వామి ఆలయానికి భారీగా విరాళాలు అందజేత

నవతెలంగాణ-పిట్లం

మండలంలోని పోతిరెడ్డిపల్లి వీరాంజనేయ స్వామి ఆలయ భూదానం నిమిత్తం భారీగా విరాళాలు అందజేసినట్లు ఆలయ అర్చకులు తేజ స్వామి మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజాంసాగర్ మండల ఎంపీపీ జ్యోతి దుర్గారెడ్డి (గోర్గల్) మండలంలోని బుర్నాపూర్ సర్పంచ్ ప్రవీణ శ్రీనివాస్‌రెడ్డి, బంకుల లక్ష్మారెడి కలిసి ఒకొక్కరు రూ.5వేల చొప్పున విరాళంగా అందజేశారు. అలాగే తడుకల్ మండలం ముర్కున్నాల సర్పంచ్ ప్రతాప్‌రెడ్డి రూ.5వేలు తడుకల్‌కు చెందిన గోపాల్‌చారి రూ.6వేలు విరాళంగా అందజేసినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఆయాగ్రామాల హనుమాన్ భక్తులు పాల్గొన్నారు.


విరాళాలు అందజేస్తున్న పలువురు

వాహనాలు తనిఖీ చేసిన బిచ్కుంద ఎస్సై

నవతెలంగాణ-బిచ్కుంద

మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా, బస్టాండ్, గోపన్ పల్లి చౌరస్తాలోని అయ్యప్ప టెంపుల్ దగ్గర కందర్ పల్లి చౌరస్తాలో బిచ్కుంద ఎస్సై మురళి తన సిబ్బందితో కలిసి వాహనాలను తనిఖీ చేశారు. ధ్రువ పత్రాలు, నంబర్ ప్లేట్లు లేని పది ద్విచక్ర వాహనాలను పట్టుకొని వాటికి చాలన్ వేసి ఇపిటి కేసులు నమోదు చేసి మొదటి తప్పుగా వదిలివేశామని, రెండవసారి తనిఖీల్లో దొరికితే పోలీస్‌స్టేషన్‌కు తరలించనున్నట్టు ఎస్సై హెచ్చరించారు. ఆర్సి, ఇన్సూరెన్స్ పత్రాలు వాహనదారుడు కలిగి ఉండాలని ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పక ధరించాలని సూచించారు. మైనర్లకు ద్విచక్ర వాహనాలు ఇవ్వరాదని ఏవైనా ప్రమాదాలు జరిగితే మైనర్ల తల్లిదండ్రులపై కేసులు నమోదు చేయనున్నట్టు హెచ్చరించారు. ఆయన వెంట పోలీస్ సిబ్బంది ఉన్నారు.


వాహనాలను తనిఖీ చేస్తున్న పోలీసులు

కూలీలకు పని రోజులు పెంచాలి

- ఉపాధి పనులు పరిశీలిస్తున్న ఎంపిడిఓ రాణి

నవతెలంగాణ-పెద్దకొడప్ గల్

మండలంలోని బూరుగుపల్లి గ్రామంలో గురువారం నాడు ఎంపీడీఓ రాణి ఉపాధి హామీ పనులను పరిశీలించారు. అనంతరం ఉపాధి కులీలతో ఆమె మాట్లాడ్తు ఉపాధి పనులకు వచ్చే కూలీలు కొలతల ప్రకారం పని చేస్తే పనికి తగ్గ కూలి డబ్బులు చెల్లించడం జరగుంతుందని ఆమె తెలిపారు.గ్రామాలలో ఉపాధి కూలీలకు అవగాహన కల్పించి కూలీలా సంఖ్య పెంచాలని ఆదేశించారు. పనులు చేసే వారికి హాజరు పట్టికలు హాజరి వెయ్యలని పనులకు రాని వారి పేర్లు హాజరిలో వెయ్యారాదనిఆదేశించారు.ఈకార్యక్రమంలో ఎంపీడీఓ రాణి, ఏపీఓ సుదర్శన్, ఫిల్డ్ ఆసిస్టెంట్ విలాష్ రావు ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

ప్రతిభ చూపిన విద్యార్థులకు సర్టిఫికెట్లు

నవతెలంగాణ-రామారెడ్డి

మండలం కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రథమ్ సృజనాత్మకత వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఆర్ట్, సైన్స్, మ్యాస్, మ్యూజిక్, నృత్యం పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు బుధవారం ప్రశంసాపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ.. విద్యార్థులు సమయాన్ని ఎలా వినియోగించుకోవాలో అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మధు శ్రీవాత్సవ, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



ప్రశంసాపత్రాలను అందుకున్న విద్యార్థులు

రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీల్లో నారాయణ విద్యార్థుల ప్రతిభ


విద్యార్థులను అభినందిస్తున్న దృశ్యం

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలోని నారాయణ పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతున్న రిషి ఆత్రేయ, నిఖిల్ చంద్ర గత నెల 16 నుండి 18 వరకు జరిగిన రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ అండర్-14 బాలుర విభాగంలో చక్కని ప్రతిభ కనబరిచారని ప్రధానోపాధ్యాయులు రజని కుమారి బుధవారం తెలిపారు. ఫిబ్రవరి 3 నుండి 7వరకు చత్తీస్‌ఘడ్‌లో జరిగే జాతీయస్థాయి టోర్నమెంట్‌లో పాల్గొంటారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా నారాయణ విద్యాసంస్థల తెలంగాణ జీఎం గోపాల్ రెడ్డి , ఏ జి ఎం శివాజీ , పీఈటీ లు రజిత, మోహన్ ల అభినందించారు.

జిల్లాస్థాయి కబడ్డీ పోటీల్లో కృష్ణవేణి పాఠశాల విద్యార్థుల ప్రతిభ


ద్వితీయస్థానంలో నిలిచిన కృష్ణవేణి పాఠశాల విద్యార్థులు

నవతెలంగాణ-బాల్కొండ

ప్రముఖ వ్యాపారవేత్త ఏనుగు దయానంద రెడ్డి జన్మదినం సందర్భంగా ముప్కాల్ మండలంలో నిర్వహించిన జిల్లా స్థాయి కబడ్డీ పోటీల్లో బాల్కొండ మండల కేంద్రంలోని కృష్ణవేణి పాఠశాల విద్యార్థులు కబడ్డీ విభాగంలో ద్వితీయ స్థానం సాధించారని బుధవారం ఆ పాఠశాల ప్రిన్సిపాల్ విజయ్ కార్తన్ తెలిపారు. ఈ సందర్భంగా విజయం సాధించిన క్రీడాకారులను, వ్యయమ ఉపాధ్యాయులు కే. గణేష్ శ్రీకాంత్ లను పాఠశాల డైరెక్టర్లు కే .భానుచందర్ , ఏ .లక్ష్మణ్ అభినందించారు.

మాట నిలబెట్టుకున్న ఎంపీ

- కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు నూతుల శ్రీనివాస్ రెడ్డి

నవతెలంగాణ-ఆర్మూర్

గత లోక్ సభ ఎన్నికలలో జిల్లా ఎంపీ ధర్మపురి అరవింద్ రైతులకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారని బిజెపి కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు నూతుల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. పట్టణ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత లోకసభ ఎన్నికల్లో పసుపు బోర్డు తెస్తానని మాట ఇచ్చిన ఎంపి ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారన్నారు. రైతుల అభ్యున్నతి కోసం కృషి చేస్తున్నారని, అదే కాంగ్రెస్ గవర్నమెంట్ ఇప్పటివరకు రైతుబంధు డబ్బులు కూడా రైతుల అకౌంట్లో జమ చేయలేదని, రైతు రుణమాఫీ ఊసే మర్చిపోయిందని, అలాంటి కాంగ్రెస్ పార్టీ ధర్మపురి అరవింద్ విమర్శించడం సిగ్గుచేటని అన్నారు. రానున్న రోజుల్లో పసుపునకు ఎన్నడు లేని విధంగా ధర పలుకుతుందని, అందుకు ఎంపీ కృషి చేస్తున్నారని అన్నారు. ఇకనైనా కాంగ్రెస్ చోటామోటా నాయకులు ఎంపీ విమర్శించడం మానుకొని రైతులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని లేకుంటే ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. సమావేశంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు ద్యాగ ఉదయ్, పట్టణ కార్యదర్శి పులి యుగంధర్, బీసీ మోర్చా పట్టణ అధ్యక్షుడు బాసెట్టి రాజ్ కుమార్, గిరిజన మోర్చా పట్టణ అధ్యక్షుడు పీర్ సింగ్ నాయక్, బాజన్న తదితరులు పాల్గొన్నారు.

కనీస వేతనాల జీవో విడుదల చేయాలి

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

కనీస వేతనాల జీవో విడుదల చేయాలని, బీడీ కార్మికులందరికీ ఆంక్షలు లేని జీవన భృతి ఇవ్వాలని రాష్ట్ర ముఖ్యమంత్రికి ఈనెల 30న మెమోరాండం అందజేసినట్టు తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్.భూమేశ్వర్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.సూర్య శివాజీ తెలిపారు. నిజామాబాద్ పట్టణ కేంద్రం కోటగల్లీలోగల ఎన్ఆర్ భవన్‌లో బుధవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. 10 సంవత్సరాల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం ఎటువంటి జీవోను తేలేదు కాబట్టి కార్మికులు తగిన గుణం పాఠం చెప్పారని అన్నారు. నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అధికారంలోకి రాగానే జీవన భృతి ఇస్తానని చెప్పి ఇప్పటివరకు ఇవ్వలేదని తెలిపారు. ధరలకు అనుగుణంగా కనీస వేతనాలు జీవో విడుదల చేయాలని, ఆంక్షలులేని జీవన భృతి బీడీ పరిశ్రమల్లో పని చేస్తున్న వారందరికీ 4 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. బీడీ పరిశ్రమపై కేంద్ర ప్రభుత్వం విధించిన జీఎస్టీని ఎత్తివేయాలని, కోప్టా చట్టాన్ని బీడీ పరిశ్రమ నుంచి మినహాయింపు చెయ్యాటానికి రాష్ట్ర ప్రభుత్వం కేంద్రం ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని అన్నారు.బీడీ కార్మికుల సమస్యలు పరిష్కరించకుంటే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చెయ్యవలసి వస్తుందని వారు హెచ్చరించారు. సమావేశంలో రాష్ట్ర గౌరవ అధ్యక్షులు బి.భూమన్న రాష్ట్ర నాయకులు ఎం.శివకుమార్, ఎం.సుప్రియ, జిల్లా ప్రధాన కార్యదర్శి జే గంగాధర్, పాల్గొన్నారు.

కమలాపూర్ పాలకవర్గానికి సన్మానం


సన్మానించిన పలువురు

నవతెలంగాణ-నవీపేట్

మండలంలోని కమలా పూర్ పాలకవర్గానికి, జిపి సిబ్బంది కార్మికులకు, అంగన్వాడీ, ఆశాలకు ఎంపీటీసీ జనార్ధన్ మరియు గ్రామ పెద్దలు బుధవారం ఘనంగా సన్మానించారు. పాలకవర్గం ఆఖరి రోజు కావడంతో సర్పంచ్ సూరవ్వ బాబు, ఉపసర్పంచ్ రమేష్ రెడ్డితో పాటు పాలకవర్గానికి ఐదు సంవత్సరాలుగా సేవ చేసినందుకు సన్మానించినట్టు ఎంపీటీసీ జనార్ధన్ తెలిపారు. ఐదు సంవత్సరాలుగా తమకు అన్ని విధాలుగా సహకరించిన పంచాయతీ కార్మికులు, సిబ్బంది మరియు అంగన్వాడి, ఆశాలు, లైన్మెన్‌ను పాలకవర్గ సభ్యులు శాలువాలతో సన్మానించి బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.

కోస్లి పంచాయతీ పాలకవర్గానికి సన్మానం



నవతెలంగాణ-నవీపేట్

మండలంలోని కోస్లి గ్రామపంచాయతీ పాలకవర్గానికి వైస్ ఎంపీపీ హరీష్, కార్యదర్శి అఖిల్ బుధవారం సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ నీలేష్ కుమార్ మాట్లాడుతూ.. గ్రామ ప్రజలు తమకు గత ఐదు సంవత్సరాలుగా సేవలందించే అవకాశం ఇచ్చినందుకు అభివృద్ధి, సంక్షేమంలో సహకరించినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు, సిబ్బంది ఉన్నారు.

అభివృద్ధి పనులు ప్రారంభించిన సర్పంచ్


పనులను ప్రారంభించిన సర్పంచ్

నవతెలంగాణ-బాల్కొండ

మండల పరిధిలోని జలాల్ పూర్ గ్రామంలో అభివృద్ధి పనులకు బుధవారం సర్పంచ్ గడచంద కల్పన భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ టాయిలెట్స్ నిర్మాణం కొరకు మండల పరిషత్ ఎంపీటీసీ నిధులు లక్ష 30వేల రూపాయలు మంజూరయ్యాయని, గ్రామంలోని మహిళా భవనం వద్ద ఈ నిధులతో టాయిలెట్స్ నిర్మాణంకోసం భూమి పూజ చేసినట్టు సర్పంచ్ తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీ నిరడి లత గంగారాం, ఉప సర్పంచ్ లింబారెడ్డి, వార్డు సభ్యులు గడచంద ప్రదీప్,కుంట శేఖర్,కారోబార్ వేణుగోపాల్, ఫీల్డ్ అసిస్టెంట్ గడచంద అనిల్, ఐకేపీ సి ఎ సుప్రియ మహిళా సంఘం అధ్యక్షులు అప్పు, విజయ, గంగు తదితరులు పాల్గొన్నారు.

సిహెచ్‌సి స్థలాన్ని కాపాడాలని ఎమ్మెల్యేకు వినతి


ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న సీహెచ్‌సీ సిబ్బంది

నవతెలంగాణ-నవీపేట్

మండల కేంద్రంలోని సిహెచ్‌సి సిబ్బంది బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డిని నిజామాబాద్‌లోని ఆయన నివాసంలో బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని సిహెచ్‌సి వెనుక వైపున గల స్థలం కబ్జాలకు గురవుతుందని అలాగే పాత ప్రాథమిక ఆరోగ్య కేంద్రం స్థలం సైతం కబ్జాకు గురైందని, సిహెచ్ సి చుట్టూ ప్రహరీ గోడ ఏర్పాటు చేయాలని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే ఆయన స్పందిస్తూ తన నిధుల నుండి ప్రహరీ గోడ ఏర్పాటు చేసి కాపాడుతానని స్థల విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి వెంటనే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారిని కావ్య, వైద్య సిబ్బంది వెంకటేష్, కిషన్, దేవేందర్, ప్రభాకర్ తదితరులు ఉన్నారు.

మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల నిరోధానికి

సమిష్టిగా కృషి చేయాలి

- కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

నవతెలంగాణ-కంఠేశ్వర్

యువతను, విద్యార్థుల భవిష్యత్తును నిర్వీర్యం చేస్తున్న మాదకద్రవ్యాలు, మత్తు పదార్థాలు నిరోధానికి కలిసికట్టుగా కృషి చేయాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో కలెక్టర్ అధ్యక్షతన బుధవారం జిల్లా స్థాయి మాదకద్రవ్యాల నిరోధక కమిటీ సమావేశం జరిగింది. పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్, అదనపు కలెక్టర్ పి.యాదిరెడ్డి, సంబంధిత శాఖల అధికారులు పాల్గొని జిల్లాలో మాదకద్రవ్యాల తయారీ, వాటి వినియోగం, రవాణా తదితర అంశాలపై క్షుణ్ణంగా చర్చించారు. వాటి నియంత్రణకు చేపట్టాల్సిన చర్యల గురించి కీలక నిర్ణయాలు తీసుకుని సంబంధిత అధికారులకు కలెక్టర్ సూచనలు చేశారు. సమాజానికి పెను ప్రమాదకరంగా మారిన మాదకద్రవ్యాల రవాణా, వినియోగంపై ఉక్కుపాదం మోపేందుకు సంబంధిత శాఖలు సమన్వయంతో మరింత గట్టిగా పని చేయాల్సిన అవసరం ఉందని సూచించారు. మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాలకు బానిసలుగా మారిన వారు వ్యక్తిగతంగా, కుటుంబపరంగా నష్టపోవడమే కాకుండా సమాజానికి కూడా హానికారకులుగా మారుతారని అన్నారు. మాదకద్రవ్యాల వినియోగం, రవాణాపై గట్టి నిఘా పెడుతూ వాటిని పూర్తి స్థాయిలో అరికట్టేందుకు అంకితభావంతో కృషి చేయాలని కలెక్టర్ హితవు పలికారు. మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాల గురించి విద్యార్థులు, యువతకు అవగాహన కల్పించేందుకు విస్తృత స్థాయిలో చర్యలు చేపట్టాలని, కళాశాలలు, ఉన్నత పాఠశాలల్లో మాదకద్రవ్యాల నిరోధక కమిటీలను ఏర్పాటు చేయాలని సూచించారు. ముఖ్యంగా తల్లిదండ్రులకు కూడా అవగాహన ఏర్పరిస్తే, పిల్లలు మాదకద్రవ్యాలు సేవించడం వంటి వ్యసనాల జోలికి వెళ్లకుండా కాపాడుకునేందుకు ఆస్కారం ఉంటుందని అభిప్రాయపడ్డారు. గంజాయి వంటి మత్తు పదార్థాలు ఎక్కడి నుండి జిల్లాకు చేరుతున్నాయి, ఏయే ప్రాంతాల్లో ఎవరు వీటిని విక్రయిస్తున్నారు, ఏ ప్రాంతాలకు జిల్లా మీదుగా రవాణా జరుగుతోంది అనే వివరాలకు పక్కాగా గుర్తిస్తూ, వాటి మూలాలను అడ్డుకోగలిగితే చాలా వరకు మత్తు పదార్థాలు వినియోగాన్ని నియంత్రించవచ్చని సూచించారు. ఈ దిశగా, పోలీస్, ఎక్సయిజ్, రవాణా తదితర శాఖలు సమన్వయంతో ముందుకెళ్లాలని అన్నారు. గంజాయి సాగు, వినియోగానికి సంబంధించి క్షేత్రస్థాయి సిబ్బందిని అప్రమత్తం చేసి, వారి ద్వారా ఎప్పటికప్పుడు సమాచారాన్ని సేకరించాలని వ్యవసాయ, అటవీ తదితర శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఇంటెలిజెన్స్ ఇతర నిఘా వ్యవస్థల ద్వారా నిషేధిత మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాలకు సంబంధించిన సమాచారాన్ని సేకరిస్తూ, పరస్పర సమన్వయంతో వాటి నిరోధానికి సంబంధిత శాఖల అధికారులు కలిసికట్టుగా కృషి చేయాలని సూచించారు. సీపీ కల్మేశ్వర్ మాట్లాడుతూ, మాదకద్రవ్యాల నిరోధానికి పోలీస్ శాఖ చిత్తశుద్ధితో కృషి చేస్తోందన్నారు. అయినప్పటికీ జిల్లాలో మత్తు పదార్థాలు వినియోగం ఒకింత ఆందోళన కలిగించే స్థాయిలోనే కొనసాగుతోందని అన్నారు. ముఖ్యంగా అల్పాజోలం వినియోగంలో రాష్ట్రంలో మొదటి మూడు స్థానాలలో ఉన్న జిల్లాలలో నిజామాబాద్ ఒకటిగా ఉందని గణాంకాల ఆధారంగా వెల్లడించారు. జిల్లాలో గతేడాది గంజాయి సాగుకు సంబంధించి ఎలాంటి కేసులు నమోదు కాలేదని, అయితే ఇతర ప్రాంతాల నుండి జిల్లాకు గంజాయిని చేరవేస్తూ పలువురు విక్రయాలు జరుపుతున్నారని, అలాంటి వారిపై నిఘా పెడుతూ దాడులు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఒడిశాలో పెద్ద ఎత్తున గంజాయి సాగు అవుతుండగా, ఆంధ్ర ప్రాంతం మీదుగా జిల్లాకు చేరుతున్నట్లు తెలుస్తోందని, ఈ మేరకు జిల్లా సరిహద్దు ప్రాంతాలలో ప్రత్యేకంగా నిఘా ఏర్పాటు చేశామన్నారు. మత్తు పదార్థాల నియంత్రణ కోసం ఎక్సయిజ్ తదితర శాఖలకు తమ పోలీసు శాఖ ద్వారా పూర్తి స్థాయిలో సహకారం అందిస్తామని అన్నారు. ఆర్టీసీ బస్సుల ద్వారా కూడా స్మగ్లర్లు గంజాయి రవాణా చేసే అవకాశాలు ఉన్నందున తమ సిబ్బందిచే నిఘా ఉంచామని తెలిపారు. ఈ సమావేశంలో నగరపాలక సంస్థ కమిషనర్ ఎం.మకరందు, అదనపు డీసీపీ జయరాం, ట్రైనీ ఐపీఎస్ చైతన్య, ఆర్డీఓ రాజేంద్రకుమార్, రాజాగౌడ్, వినోద్ కుమార్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వాజిద్ హుస్సేన్, డీటీసీ వెంకట రమణ, ఐ.బీ అధికారి ప్రసాద్, విద్య, వైద్య అటవీ, రవాణా, వాణిజ్య పన్నులు, ఔషధ నియంత్రణ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

సమాజ సేవకు 'డాక్టరేట్'


డాక్టరేట్ అందుకుంటున్న సిద్ధయ్య

నవతెలంగాణ-కంఠేశ్వర్

ప్రజాప్రతినిధులు, జిల్లా పాలన యంత్రాంగం, స్నేహ సొసైటి సిబ్బంది ప్రతి ఒక్కరి సహకారంతో చేస్తున్న సమాజ సేవలకు ఆసియా ఇంటర్నేషనల్ కల్చరల్ రీసెర్చ్ యూనివర్సిటీ ద్వారా గౌరవ డాక్టరేట్ అందుకోవడం సంతోషంగా ఉందని స్నేహ సొసైటీ కార్యదర్శి ఎస్. సిద్దయ్య తెలిపారు. మున్ముందు ప్రతి ఒక్కరి సహకారంతో మరెన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు కృషి చేస్తానని ఆయన చెప్పారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని మారుతి నగర్‌లోగల స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీ కన్స్ట్రక్షన్ దివ్యాంగుల పాఠశాలలో స్నేహ సొసైటీ కార్యదర్శి ఎస్.సిద్దయ్య విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈ నెల 27న ఆసియా ఇంటర్నేషనల్ కల్చరల్ రీసెర్చ్ యూనివర్సిటీ తమిళనాడు బోర్డు అడ్వైసర్ మాస్టర్ బాబు విజయన్, తమిళనాడు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మనోకరన్, ఆంధ్ర ప్రదేశ్ రిటైర్డ్ న్యాయమూర్తి హరిదాస్, అంకాలజీ థెరపిస్ట్, డాక్టర్ శివప్ప కె.పి నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిటీ చైర్మన్ డాక్టర్ కొప్పుల విజయ్ కుమార్ ద్వారా గౌరవ డాక్టరేట్ అందుకోవడం ఎంతో సంతోషంగా ఉందని ఆయన తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జిల్లా సహకార, జిల్లా ప్రజల సహకారంతో గత 30 ఏళ్లుగా సమాజ సేవలో భాగంగా 1992లో స్నేహ సొసైటీ చిన్న సంస్థను ఏర్పాటు చేసి నిరాశ్రయులకు వృద్దులకు దివ్యాంగులకు ఎయిడ్స్ వ్యాధి గ్రస్తులకు బాలలకు సమాజంలో హింసకు గురవుతున్న మహిళలకు న్యాయ సహాయం ఎంతోమంది నిరుపేదలకు ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతుందన్నారు.. 30 ఏళ్లుగా స్నేహ సొసైటీ ద్వారా చేస్తున్న సేవలను గుర్తించి ఆసియా ఇంటర్నేషనల్ కల్చరల్ రీసెర్చ్ యూనివర్సిటీ తమిళనాడు వారు ఈ గౌరవ డాక్టరేట్ అందజేయడం జరిగిందన్నారు. రానున్న రోజుల్లో స్వతహాగా వృద్ధాశ్రమం, ఆర్టిజం సెంటర్. కంటి ఆసుపత్రి ఏర్పాటు చేసి జిల్లా ప్రజలకు సేవలందించేందుకు కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో స్నేహ సొసైటీ ప్రిన్సిపాల్ ఎస్.జ్యోతి, వైస్ ప్రిన్సిపాల్ రాజేశ్వరి, నాన్సీ మంజుల విమల సిబ్బంది పాల్గొన్నారు. ఇదిలా ఉండగా గౌరవ డాక్టరేట్ స్నేహ సొసైటి కార్యదర్శి సిద్దయ్యకు రావడంతో స్నేహ సొసైటీ సిబ్బంది అందుల వనరుల కేంద్రం సిబ్బంది, దివ్యాంగుల పాఠశాల సిబ్బంది నిజామాబాద్ కు చెందిన ప్రముఖులు ఘనంగా సన్మానించారు.

తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-కంఠేశ్వర్

తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం క్యాలెండర్‌ను కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కార్యాలయం హమాల్వాడిలో బుధవారం విడుదల చేశారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర సలహాదారులు పెద్ది వెంకట్రాములు, జిల్లా అధ్యక్షులు శేపూరు సాయాగౌడ్, నాయకులు కోయడి నరసింహులు, శ్రీరామ్ గౌడ్, వినేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పెద్ది వెంకట్రాములు మాట్లాడుతూ... దేశంలోనే మొట్టమొదటిసారిగా ఆంధ్రప్రదేశ్ కల్లుగీత కార్మిక సంఘం 1944లో ఏర్పడి నేటికి 80సంవత్సరాలు పూర్తిచేసుకుందన్నారు. తెలంగాణలో కల్లుగీత కార్మిక సంఘం ఏర్పడి 55 సంవత్సరాలు దాటిందని, అనేక పోరాటాలు చేసి వృత్తి సంరక్షణ, గీత కార్మికుల సంక్షేమం కోసం నిర్విరామంగా పోరాడిన సంఘం అని అన్నారు. ఇప్పటికైనా గీత కార్మికుల సంక్షేమానికి సమగ్రమైన చట్టాన్ని చేయాలి. కల్లుగీత ఉత్పత్తులను ప్రోత్సహించాలని, టిఎఫ్టి, టిటిసిఎస్ షాపులకు 560 జీవో ప్రకారం ఈతవనం, తాటి వనం పెంచుకోవడానికి 5 ఎకరాల భూమిని ఇవ్వాలని కాంగ్రెస్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

సీఐకి సన్మానం



నవతెలంగాణ-భీంగల్ రూరల్

భీంగల్ పట్టణానికి ఇటీవల నిర్మల్ నుండి బదిలీపై వచ్చి బాధ్యతలు చేపట్టిన నూతన సీఐ నాగపూరి శ్రీనివాస్‌ను బుధవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మర్యాదపూర్వకంగా కలిశారు. సిఐని శాలువతో సన్మానించి అభినందనలు తెలిపారు.

వాలీబాల్ విజేత మగ్గిడి జట్టు


నగదు, షీల్డు అందుకున్న విజేతలు

నవతెలంగాణ-ముప్కాల్

ప్రముఖ పారిశ్రామికవేత్త, విద్యాదాత ఏనుగు దయానంద రెడ్డి జన్మదిన వేడుకలను పురస్కరించుకొని మంగళవారం మండల కేంద్రంలోని క్రీడా ప్రాంగణంలో అండర్-17 జిల్లా స్థాయిలో బాలబాలికలకు ఒక్కరోజు వాలీబాల్, కబడ్డీ పోటీలను నిర్వహించారు. వాలీబాల్ పోటీలలో జడ్పీహెచ్ఎస్ మగ్గిడి జట్టు (బాలికలు) ప్రథమ స్థానంలో నిలవగా, ద్వితీయ స్థానంలో కలిగోట్ జడ్పీహెచ్ఎస్, (బాలుర) విభాగంలో జడ్పీహెచ్ఎస్ పోచంపాడ్ ప్రథమ, ద్వితీయ స్థానం కాకతీయ ఉన్నత పాఠశాల నిజామాబాద్ జట్లు గెలుపొందినట్లు నిర్వాహకులు తెలిపారు. అదేవిధంగా బాలురకు కబడ్డీ పోటీలు సైతం చేపట్టారు. ఇందల్ వాయి జట్టు ప్రథమ, బాల్కొండ కృష్ణవేణి ఉన్నత పాఠశాల విద్యార్థులు ద్వితీయ స్థానంలో నిలిచారు. గెలుపొందిన జట్లకు ప్రథమ జట్టుకు రూ.10 వేలు, ద్వితీయ జట్టుకు రూ.5 వేల రూపాయలతో పాటు షీల్డ్ లను అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ముస్కు భూమేశ్వర్ రెడ్డి, సీనియర్ నాయకులు సామ వెంకట్ రెడ్డి, బద్దం నర్సారెడ్డి, మోతే గంగారెడ్డి, శ్రీనివాస్ గౌడ్, టి.సాయన్న, రిటైర్డ్ ఉపాధ్యాయులు అంజయ్య, పుష్పనాథ్, గోపీనాథ్, జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఉపాధ్యక్షులు కె.గంగాధర్, పీడీ రాజ్ కుమార్, మల్లేష్ గౌడ్, పీఈటీలు పాల్గొన్నారు.

డిసిఎల్‌కి సమ్మెనోటీస్ అందజేత


డీసీఎల్‌కు సమ్మెనోటీస్ అందజేస్తున్న నాయకులు

నవతెలంగాణ-కంఠేశ్వర్

ఫిబ్రవరి 16న జరిగే జాతీయ సమ్మెలో భాగంగా తెలంగాణ బిల్డింగ్ అదర్ కన్‌స్ట్రక్షన్స్ ఫెడరేషన యూనియన్,(సీఐటీయూ) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిజామాబాద్ జిల్లా డీసీఎల్‌కి సమ్మె నోటీసు బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి నూర్జహాన్, తెలంగాణ బిల్డింగ్ అదర్ కన్స్ట్రక్షన్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి శంకర్ గౌడ్ మాట్లాడుతూ.. కేంద్రంలోని మోడీ సర్కార్ కార్మిక చట్టాల సవరణలు ఆపాలని, ప్రైవేటీకరణను నిర్మూలించాలని డిమాండ్ చేశారు. బిల్డింగ్ నిర్మాణ కార్మికులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని, వయసు పైబడిన వారికి పదివేల రూపాయల పెన్షన్ ఇవ్వాలని, వారి పిల్లల చదువుల కొరకు స్కాలర్షిప్లు ఇవ్వాలని కోరారు. నిర్మాణ కార్మికుడు ప్రమాదంలో చనిపోతే ఇచ్చే సహాయాన్ని ఆరు లక్షల నుండి పది లక్షలకు పెంచాలని, అలాగే సహజ మరణానికి లక్ష నుండి 5 లక్షలకు పెంచాలని, దహన సంస్కారాలకు. వివాహానికి. ప్రసూతికి ఇచ్చే పరిహారాన్ని 30 వేల నుండి లక్ష రూపాయలకు పెంచాలని డిమాండ్ చేశారు. భవన నిర్మాణ కార్మికుల అడ్డాల వద్ద మౌలిక వసతులు కల్పించాలని కోరారు. ఇసుక, ఇటుక, సిమెంటు, ఇనుము ధరల పెరుగుదలను నియంత్రించాలని, ఖాళీగా ఉన్న ఏసిఎల్, డిసి ఎల్, ఏఎల్ ఓ, జూనియర్ సీనియర్ అసిస్టెంట్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని అన్నారు. వెల్ఫేర్ బోర్డు కమిటీని కార్మిక సంఘాల నాయకులతో ఏర్పాటు చేయాలని అన్నారు. భవననిర్మాణ కార్మికులకు గత ప్రభుత్వం ప్రకటించిన లక్ష మోటార్ సైకిళ్లను వెంటనే ఇవ్వాలని అన్నారు. ఫిబ్రవరి 16న జరిగే జాతీయ సమ్మెలో భాగంగా భవన నిర్మాణ కార్మికులందరూ పెద్ద ఎత్తున పాల్గొని కేంద్ర ప్రభుత్వంపై నిరసన తెలుపాలని కోరారు. కార్యక్రమంలో తెలంగాణ బిల్డింగ్ అదర్ కన్‌స్ట్రక్షన్స్ ఫెడరేషన్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు ద్యారంగుల కృష్ణ, నలవాల నరసన్న, కార్మికులు భాస్కర్,సాయిలు గఫూర్ మారుతి శ్యామ్ రాజయ్య అమీర్ రాజు మనోహర్ రవి తదితరులు పాల్గొన్నారు.

చెరువులను పరిశీలించిన ఆర్డీవో

నవతెలంగాణ-భీంగల్

పట్టణ కేంద్రంలోని రాథం చెరువు, ధర్మ రాయుడి కుంట, బాబా పూర్ గ్రామానికి ఆనుకొని ఉన్న కుంటను ఆర్మూర్ ఆర్డీవో వినోద్ కుమార్ బుధవారం పరిశీలించారు. ఇటీవల చేపట్టిన సర్వే నివేదికను పరిశీలించిన ఆర్డీవో బుధవారం ప్రత్యక్షంగా చెరువులను పరిశీలించి పలు విషయాలను తాసిల్దార్ వెంకటరమణను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ భూములను కబ్జా చేస్తే కఠిన చర్యలు తప్పవని ఆర్డీవో ఈ సందర్భంగా తెలియజేశారు. ఆర్డీవో వెంట తహసిల్దార్ వెంకటరమణ, ఆర్ఐ ధనుంజయ్, సర్వేయర్ ప్రసాద్, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.



ఆరు విభాగాల్లో బంగారు, వెండి పతకాలు


సత్తాచాటిన విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు

నవతెలంగాణ-మాక్లూర్

తెలంగాణలోని సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో ఈనెల 27నుండి 30వరకు బుద్వేల్‌లో 30 డిగ్రీ కళాశాలలకు స్పోర్ట్ మీట్ -2024న నిర్వహించారు. మండలంలోని దాస్ నగర్ సమీపంలోగల నిజామాబాద్ డిగ్రీ కళాశాలకు చెందిన పలువురు విద్యార్థులు సత్తా చాటారు. మొత్తం ఆరు విభాగాల్లో బంగారు, వెండి బహుమతులు కైవసం చేసుకున్నారు. టెన్నికాయిట్‌లో బంగారు పతకం త్రిష, ప్రియతమ, టేబుల్ టెన్నిస్‌లో వెండి పతకం సాయిప్రసన్న, హైజంప్‌లో బంగారు పతకం రంజిత, రేలే మీటర్ బంగారు పతకం, 3000 మీటర్, 800 మీటర్ వెండి పతకం రోజా గెలుపొందారు. గెలుపొందిన విద్యార్థినులకు, వారికి శిక్షణను ఇచ్చిన పీఈటీలను ప్రిన్సిపల్ లావణ్య, ఉపాధ్యాయులు అభినందించారు.

పంచాయతీ పాలకవర్గ సభ్యులకు సన్మానం


సన్మానిస్తున్న కార్యదర్శి

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండలంలోని ఉప్లూర్ గ్రామపంచాయతీ పాలకవర్గం సభ్యులకు బుధవారం వీడ్కోలు కార్యక్రమం నిర్వహించి, ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ బద్దం పద్మ చిన్నారెడ్డి దంపతులను, ఉప సర్పంచ్ నందగిరి రేఖ శ్రీధర్ దంపతులను, వార్డు సభ్యులను గ్రామపంచాయతీ కార్యదర్శి నరేందర్ ఆధ్వర్యంలో శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ పద్మ చిన్నారెడ్డి మాట్లాడుతూ.. సర్పంచ్‌గా గెలిపించి గ్రామ అభివృద్ధికి పాటుపడేలా సహకరించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో కూడా గ్రామ అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని తెలిపారు. అనంతరం సర్పంచ్ దంపతులు తమ పదవి కాలంలో అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందించిన అంగన్వాడీ టీచర్లను, ఆశా కార్యకర్తలను, మహిళా సంఘాల వివోఏలను, పంచాయతీ పారిశుధ్య, ఇతర సిబ్బందిని శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు పిప్పెర అనిల్, పంచాయతీ కార్యదర్శి నరేందర్, ఏఎస్ఎం అరుణ, వార్డు సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

వికలాంగ గుర్తింపు కోసం ఫిబ్రవరి 3న స్లాట్ బుక్ చేసుకోవాలి

• డిఆర్‌డిఎ పిడి సాయన్న

నవతెలంగాణ-కామారెడ్డి

ప్రతినెల జిల్లాలో వికలాంగుల వికలా ంగత్వం నిర్ధారణ కొరకు ఏర్పాటు చేసే సదరం క్యాంపులను ఫిబ్రవరి 7, 8, 21, 22న నిర్వహించనున్నట్టు డిఆర్డిఏ పిడి సాయన్న ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా లో ఎవరైనా వికలాంగులత్వం కలిగి ఉండి సదరం క్యాంపునకు వచ్చేవారు ఫిబ్రవరి 3న ఉదయం 11 గంటల నుంచి మీ సేవలో స్లాట్‌ను బుక్ చేసుకోవాలని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.

రాష్ట్రస్థాయి రగ్బీ పోటీలకు శాంతినికేతన్ విద్యార్థుల ఎంపిక

నవతెలంగాణ-కామారెడ్డి

యాదాద్రి భువనగిరి జిల్లాల్లో జరగబోయే రగ్బీ పోటీలకు కామారెడ్డి జిల్లా చిన్నమల్లారెడ్డి గ్రామ పరిధిలోని శాంతినికేతన్ విద్యాలయం నుంచి నలుగురు విద్యార్థులు ఎంపికైనట్టు పాఠశాల ప్రిన్సిపాల్ తెలిపారు. రిషిక, దివ్య, అభిలాష్, రిషిత్‌గౌడ్ ఈ నలుగురు విద్యార్థులు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థులను ప్రిన్సిపాల్ మరియన్, ఉపాధ్యాయులు శ్రీధర్ పటేల్, స్వామి, వ్యాయామ ఉపాధ్యాయులు రాజు, శివాజీ అభినందించారు.



ఎంపికైన విద్యార్థులు

తాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలి

• రైతులకు గ్రామస్థాయిలోనే అవగాహన కల్పించాలి

నవతెలంగాణ-దోమకొండ

గ్రామాల్లో రాబోయే వేసవిని దృష్టిలో పెట్టుకుని అధికారులు ప్రణాళికలు తయారుచేసుకోవాలని ఎంపిపి కానుగంటి శారద, జడ్పీటిసి తీగల తిర్మల్‌గౌడ్ పేర్కొన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన సర్వసభ్య సమావేశంలో ఎంపిపి కానుగంటి శారద అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ శారదా, జడ్పీటీసీ తీర్మాల్ గౌడ్ మాట్లాడుతూ.. సర్పంచ్‌ల పదవీ కాలం ముగుస్తున్నందున వచ్చే వేసవి కాలంలో గ్రామాల్లో తాగునీటి, తదితర సమస్యలు లేకుండా పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అధికారులు ఇప్పటి వరకు గ్రామాల్లో ఉన్న సమస్యలను సర్పంచ్‌లను అడిగి తెలుసుకోవాలని, వాటిని వెంటనే పరిష్కరించాలని సూచించారు. యాసంగి వరి పంటకు ప్రస్తుతం తెగుళ్ల అధికంగా పడుతున్నాయని వాటికి ఎటువంటి ఫర్టిలైజర్ మందులు వాడాలో గ్రామాల్లోనే రైతులకు అవగాహన సమావేశాలు ఏర్పాటు చేసి సూచించాలని తెలిపారు. రైతులు వరి పంటలు నిర్విరామంగా భూమి ఆరకముందే వేస్తుండటంతో ఈ తెగుళ్ల వస్తున్నాయని కావున పురుగుల మందుల వాడకం విషయంలో రైతులు వ్యవసాయశాఖ అధికారుల సలహా తీసుకోవాలని ఏవో పవన్ తెలిపారు. ఆర్‌అండ్‌బీ రోడ్ల విషయంలో నిబంధనలు ఆర్‌అండ్‌బీ అధికారులు గ్రామపంచాయతీలకు అందజేయాలని జడ్పీటిసి తీర్మల్‌గౌడ్ కోరారు. దోమకొండ మండల కేంద్రం నుంచి ముత్యంపేట్ మీదుగా కామారెడ్డి వరకు ఆర్‌అండ్‌బీ ఆధ్వర్యంలో రోడ్డు వెడల్పు పనులు త్వరితగతిన పూర్తవుతున్నాయని డిఈ శ్రీనివాస్ తెలిపారు. రోడ్డు ప్యాచ్ వర్కులు పెండింగ్ లేకుండా చూడాలని ప్రజాప్రతినిధులు కోరారు. సంగమేశ్వర గ్రామంలో అంగన్‌వాడీ భవనాలు అవసరం ఉందని సర్పంచ్ కోరారు. ప్రభుత్వ ఆసుపత్రిలో సిబ్బంది సకాలంలో విధులకు హాజరుకావడం లేదని విధులలో నిర్లక్ష్యం వహిస్తే ఉన్నతస్థాయి అధికారులకు ఫిర్యాదు చేస్తామని ప్రజాప్రతినిధులు తెలిపారు. అనంతరం సభలో ప్రజాకవి గద్దర్ జయంతి సందర్భంగా ప్రజాప్రతినిధులు నివాళులు అర్పించారు. అనంతరం గౌరవ సభ్యులు సర్పంచ్‌లను సత్కరించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి భాగ్యలక్ష్మి, ఎంపీడీవో చిన్నారెడ్డి, తహసీల్దార్ సంజీవరావు, వైస్ ఎంపిపి బాపురెడ్డి, ఎంపిటిసిలు ఫిరంగి రాజేశ్వర్, నిమ్మశంకర్, కాడారి రమేష్, కోట సదానంద, వెంకటలక్ష్మీ, ఆశని జ్యోతి, సర్పంచ్‌లు నల్లపు అంజలి, సలీం, స్వరూప, సమత, నాంపల్లి, సూర్య ప్రకాష్‌రెడ్డి, సాయిలు, నర్సవ్వ, వర్ల స్రవంతి, సొసైటీ చైర్మన్ తిరుపతి గౌడ్, కోఆప్షన్ షమ్మి, విద్యుత్ శాఖ ఎడి కిరణ్ చైతన్య, ఏవో పవన్, సిడి పివో రోచిష్మ, ఎంఈఓ ఎల్లయ్య, ఏఈలు సురేందర్‌రెడ్డి, మీన, ప్రదీప్‌కుమార్, ఎంపిఒ తిరుపతి, ఏపిఎం రాజు, ఏపిఎం రజనీ ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.



సర్వసభ్య నిర్వహిస్తున్న దృశ్యం

బోర్గాం పాలకవర్గ సభ్యులకు ఘన సన్మానం



సభ్యులను సన్మానించిన దృశ్యం

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని బోర్గాం గ్రామ పంచాయతీలో ఎంపీడీవో శంకర్, ఎంపీఓ గౌస్‌ఉద్దీన్, శ్రీనివాస్, పాలకవర్గ సభ్యులకు ఘనంగా సన్మానించినట్టు గ్రామ కార్యదర్శి సుమన్ పేర్కొన్నారు. బాధ్యతలు చేపట్టి ఐదు సంవత్సరాలు పూర్తికావడంతో వారికి పంచాయతీ తరపున శాలువాకప్పి పూలమాలలు వేసి మెమొంటోలను అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వాణి సాయిరెడ్డి, ఉపసర్పంచ్ ఫిరోజ్ ఉద్దీన్, జడ్పిటిసి మేక విజయ సంతోష్, ఎంపీటీసీ రుక్మిణి, పాలకవర్గ సభ్యులు రవీందర్, అజీముద్దీన్, లక్ష్మి, స్వరూప, అంజవ్వ, శాంతాబాయి, గ్రామ కార్యదర్శి సుమన్, కారోబార్ మహేందర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సర్పంచ్‌ల సేవలు మరువలేనివి

• ఎంపిపి బుద్ధె సావిత్రి




మాట్లాడుతున్న ఎంపీపీ

నవతెలంగాణ-బోధన్

బోధన్ ఉమ్మడి మండలంలోని ఆయా గ్రామాలకు సర్పంచులుగా ఎన్నికైన ప్రజాప్రతినిధుల సేవలు మరువలేనివని ఎంపీపీ బుద్దె సావిత్రి అన్నారు. బుధవారం బోధన్ మండల పరిషత్ కార్యాలయంలో ఐదు సంవత్సరాల పదవీకాలం పూర్తి చేసుకున్న సర్పంచ్‌లను ఆమె ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సర్పంచ్‌లు గ్రామాల్లో ప్రథమ పౌరునిగా ఎన్నికై ప్రజలకు, గ్రామానికి ఎన్నో సేవలు అందించారని అన్నారు. ఎన్ని ఆర్థిక కష్టాలు ఉన్న గ్రామ అభివృద్దె ధ్యేయంగా పనిచేయడం వారి నిబద్ధతకు నిదర్శనమన్నారు. గత ఐదు సంవత్సరాల కాలంలో ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి కోట్ల రూపాయల నిధులు మంజూరు చేసిందని, దాంతో గ్రామాలలో సంపూర్ణ అభివృద్ధి పనులు జరిగాయని అన్నారు. నేటి సర్పంచులు భవిష్యత్తులో ఉన్నత స్థాయి రాజకీయ పదవుల్లో రాణించాలన్నారు. రాజకీయాలకు అతీతంగా సర్పంచ్‌లు గ్రామాలను అభివృద్ధి చేశారని కొనియాడారు. ఐదు సంవత్సరాల కాలంలో ఎన్నో ఒడిదొడుకులు తట్టుకొని ప్రజలకు అందించిన సేవలు చిరస్థాయిగా నిలిచిపోతాయని అన్నారు. అనంతరం ఆమె సర్పంచ్‌లను శాలువా, మెమొంటోలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో జడ్పిటిసి లక్ష్మి, వైస్ ఎంపీపీ కోటగంగారెడ్డి, ఎంపీడీవో పర్సన్న, డిసిసిబి డైరెక్టర్ గంగారెడ్డి, ఎంపీఓ మధుకర్, పంచాయతీరాజ్ ఏఈ సాయిలు, మాజీ మండల రైసస కోఆర్డినేటర్ బుద్దె రాజేశ్వర్, సర్పంచ్‌ల ఫోరం మండలాధ్యక్షులు శ్రీనివాసరావు, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు జయశ్రీ, పంచాయతీ కార్యదర్శుల అధ్యక్షులు సురేష్, ఆయా గ్రామాల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన రెంజల్ సర్పంచ్



నవతెలంగాణ-రెంజల్

మండల కేంద్రమైన రెంజల్ సర్పంచ్ మరల సికారి రమేష్ కుమార్ బీఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆయన వెంట బీఆర్ఎస్ పార్టీ నాయకులు సాయగౌడ్, తాడ్‌బిలోలి వార్డుమెంబర్ నరసయ్య, స్థానిక యువత ప్రవీణ్ ప్రభాకర్ తదితరులున్నారు.

గ్రామాభివృద్ధికి పార్టీతో పనిలేదు

• ప్రజాప్రతినిధి ఎవరైనా అభివృద్ధి జరగాల్సిందే
• ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్

నవతెలంగాణ-నాగిరెడ్డిపేట్

ఎల్లారెడ్డి అభివృద్ధిలో తగ్గేదేలేదని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్ అన్నారు. బుధవారం సర్పంచ్‌ల పదవీ కాలం ముగుస్తుండడంతో మండలంలో ధర్మారెడ్డి, వెంకంపల్లి గ్రామాల నూతన గ్రామపంచాయతీల భవనాలను ప్రారంభించారు. అదేవిధంగా బొల్లారంలో సబ్‌స్టేషన్ లింగోజి పల్లి పోచమ్మ ఆలయానికి వెళ్లే దారిలో మెటల్‌రోడ్డు పనులు ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయా గ్రామాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎల్లారెడ్డి అభివృద్ధి అనేది తన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. అభివృద్ధి విషయానికి వస్తే వెనక్కి తగ్గేది లేదని ఆయన చెప్పారు. తాను అధికారంలోకి రాకముందు పోచమ్మ గుడికి మెటల్ రోడ్డు అప్పట్లో ఉన్న మంత్రి దయాకర్‌రావుతో సాంక్షన్ చేశారని, గత ఎమ్మెల్యే తనను కాకుండా నిధులు ఎలా మంజూరు చేయించుకుంటారు?, ఎలా రోడ్డు వేసుకుంటారని పోచమ్మ ఆలయానికి మంజూరైన మెటల్ రోడ్డు పనులను నిధులను నిలిపివేశారని, తాను మంజూరు చేయించిన మెటల్ రోడ్డు పనులను తానే ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. అదేవిధంగా ధర్మారెడ్డి, వెంకంపల్లి గ్రామాల నూతన గ్రామపంచాయతీ పనుల భవనాలను ప్రారంభించారు. వెంకంపల్లి మీదుగా మెదక్ జిల్లా ఏడుపాయల దేవస్థానానికి వెళ్లే రహదారి ప్రాంతంలోనూ వెంటనే పూర్తి చేయిస్తానని పోచారం ప్రాజెక్టును పర్యాటక కేంద్రంగా ఏర్పాటు చేయిస్తానని ఆయన అన్నారు. అభివృద్ధి విషయంలో ఎల్లారెడ్డిని ఒక మోడల్‌గా తయారు చేస్తానని ఆయన అన్నారు. ఎలాంటి అవినీతికి చోటివ్వకుండా పనిచేయాలని సూచించారు. ఏదైనా పొరపాటు చేస్తే సహించేది లేదన్నారు. అదేవిధంగా ఇక ముందుముందు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని ఆయన చెప్పారు. కార్యక్రమంలో బొల్లారం సర్పంచ్ వీణా, ధర్మారెడ్డి సర్పంచ్ శ్రీధర్‌గౌడ్, వెంకంపల్లి సర్పంచ్ సుభాకర్‌రెడ్డితో పాటు ఎల్లారెడ్డి ఆర్‌డిఓ ప్రభాకర్, ఎంపీపీ రాజుదాస్, జెడ్పిటిసి మనోహర్‌రెడ్డితో పాటు కాంగ్రెస్ నాయకులు రామచంద్రారెడ్డి, బోయిని విట్టల్, విట్టల్‌రెడ్డి, గులామ్ హుస్సేన్, ఇమామ్, లక్ష్మణ్, కిరణ్, మురళి, సాయిలు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే

అంకితభావంతో విధులు నిర్వహించాలి

• ఎంపీడీవో గోపాలకృష్ణ

నవతెలంగాణ-ఎడపల్లి

గ్రామపంచాయతీ కార్యదర్శులు సమయపాలన పాటించి అంకితభావంతో విధులు నిర్వహించాలని ఎడపల్లి ఎంపీడీవో గోపాలకృష్ణ అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో మండలంలోని గ్రామపంచాయతీ కార్యదర్శులతో ఆయన ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. జనవరి 31తో సర్పంచుల ఐదు సంవత్సరాల పదవీకాలం పూర్తయినందున, గ్రామపంచాయతీ బాగోగులను చూడాల్సిన బాధ్యత కార్యదర్శులదేనన్నారు. పంచాయతీకి సంబంధించిన 14 రికార్డులను క్రమంగా ఉంచాలన్నారు. ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలని తెలిపారు. ఏదైనా తెలియని విషయం ఉంటే ఎంపీఓ, ఎంపీడీవో, తహసీల్దార్ అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. ముఖ్యంగా నీటి, కుళాయి పన్నులు పేరుకుపోయినందున గ్రామపంచాయతీ కార్యదర్శులు తప్పనిసరిగా ఇంటి పన్నులను 100శాతం వసూలు చేయాలని ఆయన అన్నారు. ప్రత్యేక అధికారులు గ్రామపంచాయతీలకు రాకముందే ప్రతి ఒక రికార్డు అందుబాటులో ఉండాలని తెలిపారు. మురికి కాల్వల డ్రైనేజీలను గుర్తించి పరిశుభ్రతకు పాటుపడాలన్నారు. బోధన్ నియోజకవర్గ ఎమ్మెల్యే ఏదైనా గ్రామాన్ని సందర్శించినా ఆ గ్రామ పంచాయతీ కార్యదర్శి గ్రామాలలో ఎలాంటి సమస్యలున్నాయో, ఎలాంటి అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయో చాకచక్యంగా చెప్పాలన్నారు. సమావేశంలో మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ వినోద్, వ్యవసాయశాఖ అధికారి రామేశ్వరరావు, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ గబ్బర్‌సింగ్, పంచాయతీరాజ్ ఇంచార్జి ఏఈ లిఖిత, వ్యవసాయ శాఖ విస్తీర్ణ అధికారిని జ్యోతి, గ్రామపంచాయతీ అసోసియేషన్ యూనియన్ ఎడపల్లి మండలాధ్యక్షులు ఉదయ భాస్కర్, గ్రామపంచాయతీ కార్యదర్శులు, ఆయాశాఖల మండలస్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీడీవో

ప్రజా సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం

• బోధన్ ఎమ్మెల్యే పొద్దుటూరు సుదర్శన్‌రెడ్డి

నవతెలంగాణ-రెంజల్

తెలంగాణలో మార్పు కోరుకున్న ప్రజా సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని, ప్రభుత్వ సంక్షేమ ఫలాలను ప్రతి ఒక్కరికీ అందేలా కృషిచేస్తామని మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే పి.సుదర్శన్‌రెడ్డి స్పష్టం చేశారు. బుధవారం మండలంలోని వీరన్నగుట్ట, రెంజల్, సాటాపూర్, బోర్గం, తాడ్‌బిలోని, దండిగుట్ట, దూపల్లి గ్రామాలలో పర్యటించి ఆయాగ్రామాల సమస్యల పరిష్కారానికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని వారికి హామీనిచ్చారు. మండల కేంద్రంలోని రెంజల్ బందల్లా, మాచాపూర్ రోడ్లపై ప్రత్యేక దృష్టిసారిస్తానని ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా పాఠశాలల్లో గదుల కొరత, మౌలిక సదుపాయాల ఏర్పాటు, తాగునీటి ఎద్దడి, వృద్ధులకు పింఛన్లు, తాగునీరు సాగునీరుపై ప్రత్యేక దృష్టిని సారిస్తామని ఆయన స్పష్టం చేశారు. ప్రతి రైతు చివరి ఆయకట్టు వరకు సాగునీటిని అందించడానికి తమ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పార్టీలకతీతంగా నిరుపేదల సమస్యలపై ప్రత్యేక దృష్టిని సాధించాలన్నారు. గత ప్రభుత్వం ఇచ్చిన హామీలను అప్పటి ప్రభుత్వం నెరవేర్చలేకపోయిందని, వాటిపై తమ ప్రభుత్వం దృష్టి సారించి వాటిని పరిష్కరించడానికి కృషి చేస్తుందన్నారు. ప్రతి గ్రామంలో ఆయాశాఖల అధికారులను పిలిపించి నిలిచిపోయిన పనుల గురించి వివరణ అడిగారు. ప్రజా సమస్యలపై నిర్లక్ష్యం వహించే అధికారులపై చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మోబిన్ ఖాన్, మాజీ జెడ్పిటిసి నాగభూషణ్ రెడ్డి, మాజీ జిల్లా కార్యదర్శి జావిద్, మాజీ సింగిల్ విండో చైర్మన్లు సాయిరెడ్డి, సిహెచ్.రాములు, సాయిబాబాగౌడ్, ఎంఎల్.రాజు, గొజ్జ భూమన్న, గియాసుద్దీన్, షౌకత్, బన్సియనాయక్, కార్భానా శ్రీనివాస్, పాస్టర్ శ్రీనివాస్, సురేష్, లచ్చేవార్ నితిన్, యువజన నాయకులు కార్తీక్, సిద్ధ సాయిలు, సల్మాన్, కృష్ణ, గైన కిరణ్, రాకేష్, శంషొద్దీన్, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే

జిల్లాలో 30, 30(ఎ) పోలీసు యాక్ట్ అమలు

• జిల్లా ఎస్పి సిహెచ్. సింధుశర్మ

నవతెలంగాణ-కామారెడ్డి

కామారెడ్డి జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో ఉంచుకొని ఫిబ్రవరి 1వ తేదీ నుంచి 7వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా 30, 30(ఎ) పోలీసు యాక్ట్ 1861 అమలులో ఉంటుందని కామారెడ్డి జిల్లా ఎస్.పి. సిహెచ్.సింధుశర్మ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. దీని ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా జిల్లా ప్రజలు ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్‌లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని పేర్కొన్నారు. ప్రజాధనాన్ని నష్టం కలిగించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టవద్దని ఎస్.పి. హెచ్చరించారు. జిల్లా ప్రజలు, ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు తమకు ఈ విషయంలో సహకరించాలని కోరారు.

ఆ ముగ్గురు ఎవరు?

నవతెలంగాణ-సదాశివనగర్

మండలంలోని ముగ్గురు సర్పంచ్‌లు అక్రమాలకు పాల్పడ్డారని మండలంలో చర్చ జోరుగా నడుస్తోంది. ఆదివారం ఎల్లారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే మదన్‌మోహన్ మర్కల్ గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సదాశివనగర్ మండలంలో ముగ్గురు సర్పంచ్‌లు అక్రమాలకు పాల్పడ్డారని సమావేశంలో చెప్పారు. అయితే ఆ సమావేశానికి వచ్చిన నాయకులు ప్రజలెవరనే చర్చలు ప్రతి గ్రామంలో జోరుగా చర్చలు జరుగుతున్నాయి. సర్పంచ్‌ల పదవీకాలం ముగియడంతో ఏ నోట విన్నా అదే చర్చలు సాగుతున్నాయి.

వరిలో కాండం తొలిచే పురుగు నివారణ చర్యలు

నవతెలంగాణ-రామారెడ్డి

వరి సాగులో కాండం తొలిచే (మొగి) పురుగు సోకిన పంట పొలానికి నివారణ చర్యలు చేపట్టాలని మండల వ్యవసాయ అధికారి సోమ హరీష్ కుమార్ రైతులకు సూచించారు. మండల కేంద్రంలోని వ్యవసాయ క్షేత్రంలో, వరిసాగును పరిశీలించి, కాండం తొలిచే పురుగు నివారణ చర్యల్లో భాగంగా కార్తప్ హైడ్రోక్లోరైడ్ ఎకరాన 400 గ్రాములను, కొరోజి 60 ఎం.ఎల్ పిచికారీ చేయాలని సూచించారు. కార్యక్రమంలో స్థానిక ఏఈఓ రాకేష్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు 10/10 జీపీఏ సాధించాలి

నవతెలంగాణ-తాడ్వాయి

సాందీపని విద్యాసంస్థలు కామారెడ్డి సౌజన్యంతో విశ్వతేజ ట్రైనింగ్ అండ్ కౌన్సెలింగ్ సెంటర్ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ సైకాలజిస్ట్ తిరునగరి శ్రీహరి, మహిపాల్, సత్యం ఉన్నత పాఠశాల లో ఏర్పాటుచేసిన సమావేశంలో పాల్గొని విద్యార్థులకు మోటివేషన్ క్లాసెస్ ముఖ్యంగా టెన్త్ క్లాస్ విద్యార్థులు తమకంటూ ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకొని దానికి అనుగుణంగా ప్లాన్ ఏర్పంచుకొని నిరంతర శ్రమ ద్వారా సాధించాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా తమ కోసం తల్లిదండ్రులు పడుతున్నటువంటి శ్రమను విద్యార్థులు గుర్తించాలని వాళ్ళ ఆశయాలనునెరవేర్చి వారు సంతోషంగా ఉండేటట్టుగా విద్యార్థులందరూ కూడా కృషి చేయాలని కోరారు. 10 జీపీఏ లక్ష్యాన్ని విద్యార్థులు సాధించాలని తద్వారా పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు నివేదిత, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



విద్యార్థులతో మాట్లాడుతున్న దృశ్యం

సదాశివనగర్ సీఐగా సంతోష్‌కుమార్



నవతెలంగాణ-సదాశివనగర్

సదాశివనగర్ సీఐగా సంతోష్‌కుమార్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇదివరకు ఇక్కడ విధులు నిర్వర్తించిన రామన్ హైదరాబాద్‌కు బదిలీ కావడంతో ఆయన స్థానంలో కామారెడ్డి డీసీఆర్‌బీలో పనిచేసిన సంతోష్‌కుమార్ సదాశివనగర్ సీఐగా నియమించారు. శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజలు సహకరించాలని, మత్తుపదార్థాలకు బానిసకావొద్దని ఆయన సూచించారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

బిచ్కుంద సీఐగా నరేష్



నవతెలంగాణ-బిచ్కుంద

బిచ్కుంద మండల కేంద్రంలోని సర్కిల్ కార్యాలయంలో సీఐగా నరేష్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పని చేసిన సీఐ కృష్ణ తూప్రాన్‌కు బదిలీ కాగా సిద్దిపేట్ టాస్క్‌ఫోర్స్‌లో పనిచేసిన నరేష్ బదిలీపై బిచ్కుంద సర్కిల్ కార్యాలయానికి వచ్చారు. బిచ్కుంద సర్కిల్ పరిధిలోని రాష్ట్ర సరిహద్దుల్లో గట్టి నిఘా ఏర్పాటు చేసి ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా కృషి చేస్తానని ప్రత్యేకంగా జూదం, దొంగతనాల నివారణకు పెట్రోలింగ్ నిర్వహించి శాంతి భద్రతలను కాపాడేందుకు కృషి చేస్తానని సీఐ నరేష్ అన్నారు.

విద్యార్థులకు అభినందన సభ



మాట్లాడుతున్న ఎస్సై సందీప్‌కుమార్

నవతెలంగాణ-కోటగిరి

మండల కేంద్రంలోని శ్రీ వివేకానంద పాఠశాలకు చెందిన విద్యార్థులు అంతర్జాతీయ కరాటే పోటీలలో హైదరాబాద్‌లోని సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో 16 మంది విద్యార్థులు పాల్గొని 24 మెడల్స్ సాధించడంతో బుధవారం అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా కోటగిరి ఎస్సై సందీప్‌కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులను అభినందించారు. స్వీయ రక్షణకు కరాటే ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు క్రీడలలో పాల్గొనాలని, హైదరాబాదులో అంతర్జాతీయ పోటీలలో బంగారు పతకాలు సాధించిన విద్యార్థులందరినీ ప్రత్యేకంగా అభినందించారు. కరాటే మాస్టర్లు ఖయ్యూం, పల్లవిని అభినందించారు. వివేకానంద పాఠశాలకు ఓవరాల్ చాంపియన్‌షిప్ రావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పాఠశాల మేనేజ్‌మెంట్ హనుమంతరావు, శివ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

వ్యాయామ ఉపాధ్యాయుడికి ఏపిజే అబ్దుల్ కలామ్ అవార్డు




అవార్డు అందుకుంటున్న లక్ష్మణ్ రాథోడ్

నవతెలంగాణ-గాంధారి

గ్రామీణ ప్రాంతా విద్యార్థులను నిరంతరం క్రీడా శిక్షణ ఇస్తూ వాలీబాల్, షూటింగ్ బాల్‌లో ఎంతో మందిని జాతీయ స్థాయి వరకు రాణించేందుకు కృషి చేస్తున్న పోతంగల్ ఉన్నత పాఠశాల వ్యాయమ ఉపాధ్యాయుడు లక్ష్మణ్ రాథోడ్‌కు డాక్టర్ ఏపిజే అబ్దుల్ కలామ్ రాష్ట్ర స్థాయి అవార్డును నిర్మల్ జిల్లాలో మా అమ్మ నాన్న ఫౌండేషన్ ఫుడ్ బ్యాంకు వారు అందజేసినట్లు ఆయన తెలిపారు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధ్వర్యంలో కొనసాగే వేసవి క్రీడా శిక్షణ శిబిరాలు నిరంతరం కొనసాగిస్తూ గ్రామీణ విద్యార్థులకు క్రీడా సౌకర్యాలు కల్పిస్తున్నారు. దానితో పాటు 2017 సంవత్సరంలో మా అన్న పేరుతో బామన్ నాయక్ స్పోర్ట్స్ ఫౌండేషన్ 892/2017ను స్థాపించి దాని ద్వారా క్రీడా సదుపాయాలు, క్రీడ దుస్తులు, అందిస్తూ క్రీడా సౌకర్యాలు పల్లెటూరి విద్యార్థులకు అందిస్తున్నందుకు రాష్ట్రస్థాయి అవార్డు ఇచ్చినట్లు ఆయన తెలిపారు. క్రీడల అభివృద్ధికి గానూ గతంలో పలుమార్లు స్వచ్ఛంద సంస్థలు జాతీయస్థాయి అవార్డులు అందించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాఅమ్మనాన్న ఫౌండేషన్ (ఫుడ్ బ్యాంకు) వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు ఆంజనేయులు, శ్రీసాయి అనాథ ఆశ్రమ వ్యవస్థాపకులు అశోక్ స్థానిక నాయకులు పాల్గొన్నారు.

తిప్పారం తాండ పాఠశాలలో సరస్వతి విగ్రహ ప్రతిష్ఠాపన



విగ్రహ ప్రతిష్ఠాపన చేసిన దృశ్యం

నవతెలంగాణ-గాంధారి

మండలంలోని తిప్పారం తాండ గ్రామపంచాయతీ పరిధిలోని ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ కేంద్ర ప్రాంగణంలో ఘనంగా జ్ఞాన సరస్వతి దేవి విగ్రహ ప్రతిష్ఠాపన చేపట్టారు. సరస్వతి విగ్రహాన్ని దాత మంజాబీర్మల్ అందజేశారు. సరస్వతి దేవి విగ్రహానికి హెూమం, పూజా కార్యక్రమం నిర్వహించి ప్రతిష్టాపన చేశారు. ఈ కార్యక్రమాన్ని సర్పంచ్ సుందరిబాయి బిషన్‌లాల్ ఆధ్వర్యంలో విద్యా కమిటీ చైర్మన్ మంజ పెంటయ్య నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి సేవల, పిఏసిఎస్ వైస్‌చైర్మన్ ఉద్దల్ సింగ్, గ్రామపెద్దలు టీకారాం గంగారం, యువకులు తాన్‌సింగ్, ఉపాధ్యాయులు స్వప్న, రవి, ప్రకాష్, అంగన్వాడీ టీచర్ శారద పలువురు పాల్గొన్నారు.

4
నవతెలంగాణ
నిజామాబాద్
గురువారం | ఫిబ్రవరి 01, 2024 | www.navatelangana.com

దళిత జర్నలిస్టును సన్మానించిన మేయర్ నీతు కిరణ్

నవతెలంగాణ-డిచ్‌పల్లి


జర్నలిస్టును సన్మానిస్తున్న మేయర్

అంతర్జాతీయ దళిత జర్నలిస్టుల సంఘం 2వ వార్షిక మహా సభల సందర్భంగా బుధవారం జిల్లా కేంద్రంలో జరిగిన ఒక కార్యక్రమంలో నిజామాబాద్ నగర మేయర్ నీతు కిరణ్ చేతుల మీదుగా శాలువాతో సన్మానం చేశారు. ఉత్తమ జర్నలిస్టు అవార్డును ఇందల్ వాయి మండల సీనియర్ జర్నలిస్టు గంగాధర్ అందుకున్నారు. మండల జర్నలిస్టుకు ఉత్తమ జర్నలిస్టు అవార్డు రావడంతో తోటి జర్నలిస్టులు హర్షం వ్యక్తం చేస్తు శుభాకాంక్షలు తెలిపారు.

వివాద స్థలాన్ని పరిశీలించిన అధికారులు

నవతెలంగాణ-బాల్కొండ


స్థల మ్యాప్‌ను పరిశీలిస్తున్న అధికారి

మండల కేంద్రంలోని పలు వివాద స్థలాల్లో ఒకటైన సర్వేనెంబర్ 1333 ని బుధవారం డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వే గంధం వెంకటేశ్వర్లు పరిశీలించారు. కొన్ని రోజుల నుండి వివిధ పత్రికల్లో సర్వేనెంబర్ 1333 కబ్జా గురించి కథనాలు రాశారు. కథనాలకు స్పందించిన బాల్కొండ తహసీల్దార్ శ్రీధర్ డిమార్కేషన్ కొరకు ల్యాండ్ సర్వే ఏడికి నివేదిక పంపారు. ఈ సందర్భంగా సర్వే నంబర్‌లో బౌండరీలను తహసిల్దార్ శ్రీధర్, సర్వేయర్ జవహర్, ఆర్ ఐ రాఘవేందర్, రెవిన్యూ సిబ్బందితో కలిసి పరిశీలించారు. గురువారం నుండి సర్వే చేపడతామని డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వే వెంకటేశ్వర్లు తెలిపారు.

క్షత్రియ ఇంజనీరింగ్ కళాశాలలో ఐసిటీ వర్క్ షాప్



మాట్లాడుతున్న ఐసీటీ అకాడమీ హెడ్ గోపాల్

నవతెలంగాణ-ఆర్మూర్

మండలంలోని చేపూర్ గ్రామ శివారులో క్షత్రియ ఇంజనీరింగ్ కళాశాల, పేపాల్ ఫౌండేషన్ కలిసి సంయుక్తంగా ఐసిటి వర్క్ షాపును బుధవారం ప్రారంభించారు. ఈ వర్క్ షాప్ ఈనెల 24వరకు జరగనుంది. ఈ కార్యక్రమానికి ఐసిటి అకాడమీకి చెందిన తెలంగాణ హెడ్ గోపాల్ ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రధానోపన్యాసం చేశారు. ఆయన ప్రసంగిస్తూ ఐసిటి పరిజ్ఞానంతో సేల్స్ ఫోర్స్ సంబంధించిన ఉద్యోగాలు ఎలా పొందవచ్చో విద్యార్థులకు సోదాహరంగా వివరించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో సేల్స్ ఫోర్స్ టెక్నాలజీస్, టూల్స్‌పై శిక్షణ ఇవ్వనున్నారు.

క్షత్రియ విద్యాసంస్థల కార్యదర్శి అల్జాపూర్ దేవేందర్ మాట్లాడుతూ.. మారుతున్న టెక్నాలజీల పట్ల లోతైన అవగాహనను పొందేందుకు, ఐసిటి టెక్నాలజీ వంటి అంశాలపై వర్క్ షాప్స్ ఉపయోగ పడుతుందని అన్నారు. ప్రిన్సిపాల్ రామ్ కింకర్ పాండే మాట్లాడుతూ ఐసిటిలో అనేక ఉద్యోగాలు ఏర్పడుతున్నాయని, కాబట్టి విద్యార్థులు ఈ టెక్నాలజీని నేర్చుకోవాలని, మరింత పరిజ్ఞానం నుండి పొందాలని తద్వారా ఉద్యోగం పొందడం చాలా సులభతరం అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమానికి ఐసీటీ అకాడమీ నుండి ధీరజ్, సతీష్ కుమార్ లు, ,గౌస్ పాష శిక్షకులుగా వ్యవహరించనున్నారు. కార్యక్రమంలో టిపిఓ సునీల్ గటాడి, వివిధ విభాగాల అధిపతులు కంప్యూటర్ సైన్స్ డిపార్ట్మెంట్ అధ్యాపకులు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఐఎన్‌టియుసి జిల్లా ప్రధాన కార్యదర్శిగా మల్యాల గోవర్ధన్

- నియామకపత్రాన్ని అందజేసిన జిల్లా అధ్యక్షులు రమేష్ గౌడ్

నవతెలంగాణ-కంఠేశ్వర్

ఐఎన్‌టియుసి జిల్లా ప్రధాన కార్యదర్శిగా మల్యాల గోవర్ధన్‌కు జిల్లా అధ్యక్షులు రమేష్ గౌడ్, చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందజేశారు. బుధవారం జిల్లా కాంగ్రెస్ భవన్‌లో ఐఎన్‌టియూసి జిల్లా అధ్యక్షులు ఎన్.రమేష్ గౌడ్, గౌరవ అధ్యక్షులు లక్ష్మణ చారి విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు ఎన్. రమేష్‌గౌడ్ మాట్లాడుతూ.. మల్యాల గోవర్ధన్ నిజామాబాద్ జిల్లాలో కార్మికుల సమస్యలపై అనేక పోరాటాలను నిర్వహించారని, కార్మికులను సంఘటితం చేసి అనేక యూనియన్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఐఎన్‌టియుసి జిల్లా ప్రధాన కార్యదర్శిగా మల్యాల గోవర్ధన్ ను నియమిస్తూ నియామక పత్రాన్ని అందజేయడం జరిగింది అన్నారు. ఐఎన్‌టియుసి జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన మల్యాల గోవర్ధన్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికుల పక్షపాతిగా ఉందని, జిల్లాలో ఉన్న కార్మికులను సంఘటితం చేసి ఐఎన్‌టియుసిని మరింత బలోపేతం చేస్తామని అన్నారు.

ప్రాణ రక్షణ, నైపుణ్యాలపై శిక్షణ

- ప్రాజెక్టు రిజర్వాయర్ వద్ద ప్రాక్టికల్స్ ప్రదర్శన


మాట్లాడుతున్న జిల్లా మత్స్యశాఖ అధికారి రాజ్‌నర్సయ్య

నవతెలంగాణ-ముప్కాల్

మండల కేంద్రంలోని రైతు వేదిక సభ స్థలిలో బుధవారం నేషనల్ ఫిషరీస్ డెవలప్‌మెంట్ ఆఫ్ బోర్డ్ (ఎన్‌ఎఫ్డీబి), ఇండియన్ ఇమ్యునాలజీ లిమిటెడ్ వారి (సీఎస్‌ఆర్) ప్రాజెక్ట్ సంయుక్తంగా కలిసి మత్స్యకారుల ప్రాణ రక్షణ, నైపుణ్యాలపై శిక్షణ, అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ సదస్సులో జిల్లా మత్స్యశాఖ అధికారి రాజ్ నర్సయ్య ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. అంతకుముందు ఎన్‌ఎఫ్డీసీ సీనియర్ ఎగ్జిక్యూటివ్ సభ్యులు కంచి భార్గవి మాట్లాడుతూ.. శ్రీరాంసాగర్ ప్రాజెక్టు గోదావరి నది ఒడ్డున వృత్తి రీత్యా మత్స్యకారులు (జాలరులు) చేపలు పట్టేందుకు వెళ్లే సమయంలో తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కల్పించారు. అదేవిధంగా గ్రూప్ ఆక్సిడెంట్ ఇన్సూరెన్స్ స్కీమ్ గురించి వివరించారు. ప్రమాద సమయంలో తక్షణం తీసుకోవలసిన జాగ్రత్తలపై ఐటియూఎస్ ఇండియన్ రెస్క్యూ అకాడమీ మహేష్ వారి బృందం ప్రాజెక్టు రిజర్వాయర్ వద్ద ప్రాక్టికల్స్‌గా ప్రదర్శించారు. కార్యక్రమంలో జిల్లా ఏడీ రాజా నర్సయ్య, ఎన్‌ఎఫ్డీసీ సీనియర్ ఎగ్జిక్యూటివ్ సభ్యులు కంచి భార్గవి, ఐటియూఎస్ ఇండియన్ రెస్క్యూ అకాడమీ మహేష్, సోన్ పేట్ నారాయణ, జిల్లా మత్స్య శాఖ సిబ్బంది, ఎన్‌ఎఫ్డీసీ బృందం, మత్స్యకారులు తదితరులు పాల్గొన్నారు.

బదిలీ అయిన ఉపాధ్యాయులకు సన్మానం


ఉపాధ్యాయులను సన్మానిస్తున్న దృశ్యం

నవతెలంగాణ-ఏర్గట్ల

తడపాకల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విధులు నిర్వర్తించి బదిలీపై వెళ్ళిన ఉపాధ్యాయులు రవీందర్, శంకర్, విజయలక్ష్మి లను పాఠశాల తరపున సన్మానించారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ.. బోధనలో వచ్చిన సందేహాలను ఎప్పటికప్పుడు నివృత్తిచేశారని, చదువులో వెనుకబడిన వారి కోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారని, గురువుల సేవలు మరువలేనివని అన్నారు. తోటి ఉపాధ్యాయులు మాట్లాడుతూ...స్థాన చలనంతో మంచి సహచరులను కోల్పోతున్నామని, వారి సహకారంతో ఉత్తమ ఫలితాలు సాధించామని గుర్తుచేసుకున్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు అబ్దుల్ జావీద్,ఉపాధ్యాయులు ప్రవీణ్ శర్మ సుధాకర్, గంగాధర్, కృష్ణ ప్రసాద్, నాగప్ప, రాములు, సుజాత, స్వప్న పాల్గొన్నారు.

ఇండియా కూటమి పార్టీలు కాంగ్రెస్ చోడో యాత్ర

- ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి
- లక్కోరాలో బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం
- భారీగా తరలివచ్చిన బీఆర్ఎస్ శ్రేణులు

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

ఒకవైపు రాహుల్ జోడోయాత్ర చేస్తుంటే...మరోవైపు ఇండియా కూటమి నుండి ఇతర పార్టీలు కాంగ్రెస్ చోడో యాత్ర చేస్తున్నాయని బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. బుధవారం వేల్పూర్ మండలం లక్కోరా గ్రామంలోని ఏఎన్ జి ఫంక్షన్ హాల్ లో బాల్కొండ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేముల మాట్లాడుతూ... పార్లమెంట్ ఎన్నికల్లో గెలిపిస్తేనే హామీలు వందశాతం నెరవేరుతాయని ముఖ్యమంత్రి అనడం హామీల అమలు నుండి దూరంగా పారిపోవడమేనన్నారు. అధికారంలోకి రాగానే అమలు చేస్తానన్న హామీలు పార్లమెంట్ ఎన్నికల లోపు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అమలు పరచాలని డిమాండ్ చేశారు. లేకుంటే కాంగ్రెస్ పార్టీ ని రాబోవు కాలంలో ప్రజలు బొందపెట్టడం ఖాయమన్నారు. బాల్కొండలో మూడవ సారి గెలవటం మామూలు విజయం కాదన్నారు.సాధించిన తెలంగాణను అన్ని రంగాల్లో నంబర్ వన్‌గా నిలిపిన గొప్ప వ్యక్తి కేసీఆర్ కు దక్కాల్సిన గౌరవం దక్కలేదనే బాధ ప్రజలందరిలో ఉందని తెలిపారు. బిఆర్ఎస్ అధికారం పోవటానికి ఎన్నో కారణాలు ఉన్నాయని, కర్ణుడి చావుకు వంద కారణాలుఅన్నట్లు జరగిందన్నారు. కేవలం 1.8 శాతం ఓట్ల తేడాతో మాత్రమే వొడిపోయాము తప్ప ప్రజలు పూర్తిగా తిరస్కరించలేదన్నారు. అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా నిరంతరం పనిచేయటం వల్ల పార్టీ నిర్మాణానికి పూర్తి స్థాయి సమయం ఇవ్వలేక పోయామని తెలిపారు.తెలంగాణ బాగుపడితే పార్టీ బాగున్నట్లే అని నమ్ముకుని పార్టీ సంస్థాగత నిర్మాణంపై నిర్లక్ష్యం చేసామన్నారు. రాజకీయాలు, అభివృద్ధి వేరు వేరు అని గ్రహించలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఐదేళ్ల పాలిస్తుందని నమ్మకం లేదని పేర్కొన్నారు. వాళ్ళు ధర్మ బద్ధంగా గెలవలేదని, కాంగ్రెస్ పార్టీ అబద్ధపు ప్రచారాలను పసిగట్టలేకపోయామని తెలిపారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సవాల్ ..

ప్రజాదర్బార్‌లో ఒక్కరోజుమాత్రమే పాల్గొని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పత్తాలేకుండా ఎక్కడికి వెళ్లారని, ప్రజా దర్బార్‌లో ఇపుడు అధికారులు తప్ప ముఖ్యమంత్రి కలవటం లేదని అన్నారు. ప్రగతి భవన్‌లో కాకుండా వేరే చోట ముఖ్యమంత్రి ఎందుకు ఉంటున్నారో సమాధానం చెప్పాలని సవాల్ చేశారు. అధికారంలోకి వచ్చిన 50 రోజుల్లో 14 వేల కోట్లు అప్పులు ఎందుకు చేశారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. హామీలపై ప్రజలు నిలదీయాలని సూచించారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని భూస్థాపితం చేయటమే లక్ష్యంగా పనిచేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకుంటే హామీలు అమలు చేయమని చెప్తున్న సిఎం రేవంత్ రెడ్డి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలపై మాట్లాడిన వీడియోలను మంత్రి స్క్రీన్‌పై ప్రదర్శించారు. ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర రెడ్డి మాట్లాడుతూ....బిఆర్ఎస్ పాలనలో ప్రజలు లబ్ధి పొందారు తప్ప కార్యకర్తలు నిస్వార్థంగా పనిచేశారన్నారు. కేసీఆర్ ప్రభుత్వంలో రాష్ట్రంలో రైతుల ఆత్మహత్యలు తగ్గినాయన్నారు. 24 గంటల ఉచిత కరెంట్ ఇచ్చిన ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్ అని, ఇపుడు 5గంటల కరెంటు కూడా సరిగా రైతులకు అందటం లేదని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం కొన్నట్లు వరి ధాన్యాన్ని ప్రభుత్వమే కొనాలని డిమాండ్ చేశారు. కాళేశ్వరంపై తప్పుడు ప్రచారం చేసి అబద్ధాన్ని నిజం అని నమ్మించారన్నారు. రంగనాయక సాగర్, కొండ పోచమ్మ ప్రాజెక్ట్ లు ఎక్కడి నుండి వచ్చాయన్నారు. రాష్ట్ర లో 3 కోట్ల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి ఎలా వచ్చిందో ఆలోచన చేయాలని కోరారు. తెలంగాణలో 99 శాతం 10 ఎకరాల లోపు భూమి ఉన్న రైతులే ఉన్నారని తెలిపారు.బిఆర్ఎస్ పార్టీ రైతు బంధు కోసం కేటాయించిన 7500 కోట్ల నిధులు ఎక్కడికి పోయాయని ప్రశ్నించారు. రైతు బంధు అడిగితే చెప్పుతో కొట్టమని మంత్రి కోమటి రెడ్డి అనటం ఎంతవరకు సమంజసం అని నిలదీశారు.కేసీఆర్ హయాంలో ఉద్యోగాలు ఇవ్వలేదని అసత్య ప్రచారం చేశారని, రెండున్నర లక్షల ఉద్యోగాలు ఇచ్చింది కేసీఆర్ ప్రభుత్వం అని అన్నారు. స్టాఫ్ నర్సు పోస్టులకు నోటిఫికేషన్ ఇచ్చి పరీక్షలు నిర్వహించింది బీఆర్ఎస్ ప్రభుత్వం అయితే కాంగ్రెస్ వాళ్లు తామే ఇస్తున్నట్లు ప్రచారం చేసుకుంటున్నారని ఎద్దేవా చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు డాక్టర్ మధు శేఖర్, కోటపాటి నరసింహ నాయుడు, మండల పార్టీ అధ్యక్షులు, ఎంపిపి, జెడ్పిటిసిలు సర్పంచ్, ఎంపిటిసి లు, మండల, గ్రామ స్థాయి నాయకులు ,ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎమ్మెల్యే వేములు ప్రశాంత్‌రెడ్డి

మహారాణి శీలం జానకీబాయి సేవలు మరువలేనివి

- పురాతన సంపదను కాపాడుకోవాలి
- ముని మనుమరాలు అనురాధ రెడ్డి, సిఐ మల్లేష్, తహసిల్దార్ వెంకట్రావు

నవతెలంగాణ-డిచ్‌పల్లి


విగ్రహావిష్కరణ చేసిన జానకీబాయి మునిమనుమరాలు

మహారాణి శీలం జానకి బాయి హయాంలో చేసిన సేవలను మర్చిపోవద్దని, పురాతన సంపదను కాపాడుకునే బాధ్యత చేపట్టాలని సంస్థాన్ సిర్నాపల్లి సంస్థానాధీశులు మహారాణి శీలం జానకి బాయి ముని మనుమరాలు అనురాధ రెడ్డి, డిచ్‌పల్లి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కె మల్లేష్, తహసిల్దార్ వెంకట్రావు, సర్పంచ్ తేలు విజయ్ కుమార్, ఎంపిటిసి కచ్చకాయల అశ్విని శ్రీనివాస్, ఉప సర్పంచ్ నవీన్ గౌడ్ అన్నారు. బుధవారంఇందల్ వాయి మండలంలోని సంస్థాన్ సిర్నాపల్లి లో మహారాణి శీలం జానకీ బాయి విగ్రహావిష్కరణ, గ్రంథాలయంను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నవీపేట్ మండలంలోని సిరన్ పల్లి నుండి ఇందల్ వాయి మండలంలోని సంస్థాన్ సిర్నాపల్లి వరకు శీలం జానకి బాయి పాలన చేశారన్నారు. వారి హయంలోనే కుంటలు, చెరువుల నిర్మాణం చేపట్టారని, అవి నేడు కూడా చెక్కుచెదరకుండా ఉన్నాయన్నారు. సిర్నపల్లి సర్పంచ్ తెలు విజయ్ కుమార్, ఎంపిటిసి కచ్చకాయల అశ్విని శ్రీనివాస్,ఉప సర్పంచ్ నవీన్ గౌడ్, గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు, యువకులు ముందుకు వచ్చి పురాతనమైన గడిని పునరుద్ధరించడానికి విశేష కృషి చేసి అందంగా తీర్చిదిద్దారని, రాబోవు తరం కూడా ఇలాంటి మంచి కార్యక్రమాలు చేపట్టాలని పేర్కొన్నారు. ఈ గడి మన ఆస్తి దీన్ని కాపాడుకునే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, చెక్కు చెదరకుండా ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉండాలని, ఇక్కడ తమ పూర్వీకులు చిన్నప్పుడు ఇక్కడే ఉండే వారని, తాము కూడా అప్పుడప్పుడు రాకపోకలు సాగించామని, ఇంత అద్భుతమైన కట్టడం ఆనాడు నిర్మించడం అభినందనీయ మన్నారు. శీలం జానకి బాయి విగ్రహం ఏర్పాటు చేయడానికి ముందుకు వచ్చిన వారందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గడి పైన రెండవ అంతస్తులో గ్రంథాలయం నెలకొల్పడం అభినందనీయమని, దీన్ని ఎల్లప్పుడూ కొనసాగే విధంగా కృషి చేయాలన్నారు. అనంతరం గ్రామపంచాయతీ పాలకవర్గానికి బదిలీపై వెళ్లిన అధ్యాపకులను, పంచాయతీ కార్యదర్శి బి.నాగేష్, కారోబార్ నర్సయ్య, పంచాయతీ సిబ్బంది ఘనంగా సన్మానించి మమెంటోలను అందజేశారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు కుందన్ గణేష్, మళ్లే శోభన్, పద్మాల సత్యవ్వ, ఫాతిమాబీబీ, అంబోజీ నాగరాణి, అనసూయ, శోభ, అధ్యాపకులు, గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు, గ్రామస్తులు, యువకులు, విద్యార్థులు, మహిళలు పాల్గొన్నారు.


సర్పంచులను సన్మానించిన కార్యదర్శి, సిబ్బంది

ఎమ్మెల్యేను కలిసిన ఆలయ కమిటీ సభ్యులు

నవతెలంగాణ-సిరికొండ

మండల కేంద్రంలోని ముషీర్ నగర్ గ్రామ జగదాంబ దేవి మాత ఆలయ కమిటీ సభ్యులు బుధవారం డిసిసి ప్రధాన కార్యదర్శి భాస్కర్ రెడ్డి , ఎస్టీ సెల్ జిల్లా నాయకులు సంతోష్ నాయక్ భూపతి నాయక్ ఆధ్వర్యంలో రూరల్ ఎమ్మెల్యే రేకులపల్లి భూపతి రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఆలయ అభివృద్ధి కోసం తోడ్పడాలని కోరారు. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి ఆలయ అభివృద్ధికి గ్రామ అభివృద్ధికి ఎల్లవేళలా తోడుంటానని హామీఇచ్చారని తెలిపారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ మాలవత్ గజన్ లాల్ నాయక్, పూజారి బిక్య, రాజేందర్, మోజీరామ్ మోహన్, లష్కర్, గజన్, మోతిసింగ్, మోజీరామ్, దర్సింగ్, రాజు, నౌసిలాల్, రూప్ సింగ్ తదితరులు పాల్గొన్నారు


ఎమ్మెల్యేను కలిసి మాట్లాడుతున్న ఆలయ కమిటీ సభ్యులు

సర్పంచుల సేవలు వెలకట్టలేనివి

- సర్పంచులకు సన్మానం చేసిన ఎంపీపీ, అధికారులు

నవతెలంగాణ-డిచ్‌పల్లి


సర్పంచులను సన్మానించిన ప్రజాప్రతినిధులు, అధికారులు

ఐదేళ్లుగా గ్రామఅభివృద్ధికి చేసిన సేవలను వెలకట్టలేనివని, సర్పంచుల పదవి కాలంలో ఎన్నో ఆటు పోట్లను ఎదుర్కొంటు ముందుకు సాగారని ఎంపీపీ గద్దె భూమన్న (శ్రీనివాస్), ఎంపిడిఓ టీవీఎస్ గోపి బాబు అన్నారు. బుదవారం డిచ్ పల్లి మండల పరిధిలోని 34 గ్రామపంచాయతీల్లోని సర్పంచులకు మండల పరిషత్ సమావేశ మందిరంలో సర్పంచులకు మండల పరిషత్ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలోఎంపీపీ గద్దె భూమన్న మాట్లాడుతూ సర్పంచుల పదవి కాలం ముగియడంతో పెండింగ్ బిల్లులు రాక అయోమయంలో ఉన్నారని అన్నారు. సర్పంచుల పదవి కాలం ముగియడంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక పాలన అధికారులు నియమించి పరిపాలన కొనసాగించనున్నారని వివరించారు. కరోనా రెండు సంవత్సరాలు సర్పంచులు బిల్లులు రాక ఆందోళన చెందుతునే ప్రభుత్వ ఆదేశాలను అమలు చేసినట్లు ఎంపిడిఓ టీవీఎస్ గోపి బాబు అన్నారు. సర్పంచ్ల పదవీకాలంలో గ్రామాల అభివృద్ధికి మండల పరిషత్ అభివృద్ధి అధికారి నిధులు అందించారని, ఎలాంటి ఆటంకాలు కలగకుండా చూశారని సర్పంచులు అధికారులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రతి గ్రామ సర్పంచ్ ట్రాక్టర్ల కనుగోలుకు ఇతర అభివృద్ధి పనులకు 50 శాతంపైగా సొంత నిధులు బాకీలు తెచ్చి గ్రామాలను అభివృద్ధి చేశారని వెంటనే బకాయి నిధులను ప్రభుత్వం అందించి ఆదుకోవాలని పలువురు సర్పంచులు అన్నారు. కార్యక్రమంలో ఎంపీఓ శ్రీ నివాస్, సర్పంచ్ల సమాఖ్య మండల అధ్యక్షులు మోహన్ రెడ్డి, ఏఈ శ్రీధర్ బాబు సర్పంచులు పాల్గొన్నారు.

పట్టణ స్టేషన్ హౌస్ ఆఫీసర్‌గా రవికుమార్



నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణ స్టేషన్ హౌస్ ఆఫీసర్ గా రవికుమార్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ 20 నెలల పాటు పనిచేసిన సురేష్ బాబు బదిలీ కాగా వీరి స్థానంలో సిద్దిపేట రెండవ టౌన్ నుండి రవికుమార్ వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానంతో పాటు, శాంతి భద్రతల పర్యవేక్షణకు, ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.

ఆర్ట్స్ అండ్ క్రాఫ్ట్ ప్రదర్శనలు


మాట్లాడుతున్న పరిపాలనా అధికారి పద్మ

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణ శివారులోని గాంధీ నగర్‌లోగల ఆక్స్ఫర్డ్ పాఠశాలలో బుధవారం ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొని తెలంగాణ చారిత్రక కట్టడమైన గోల్కొండ కోట, కేదారినాథ్ గుడి, పోస్ట్ ఆఫీస్, అయోధ్య రామ మందిరం, ఆక్స్ఫర్డ్ పాఠశాల నమూనా, గృహ అలంకరణ వస్తువులు అందంగా తయారు చేసి ప్రదర్శించారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ మానస గణేష్ మాట్లాడుతూ, విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను, సృజనాత్మకతను పెంపొందించడంలో ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ విద్య కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. ఈ ఆర్ట్ అండ్ క్రాఫ్ట్, చిత్రలేఖనం, చిత్రపటాలు గీయడం వంటి నైపుణ్యాలు పిల్లల్లో చిన్నతనం నుండే అలవర్చుకోవాలని, అటువంటి నైపుణ్యాలు కలిగిన వారిని తల్లిదండ్రులు ప్రోత్సహించాలని అన్నారు. ఇటువంటి ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ నిర్మాణాలు చేసేటప్పుడు విద్యార్థుల్లో మానసిక వికాసం సామాజిక వికాసం పెంపొందుతుందని అన్నారు. పిల్లలు తయారు చేసిన నిర్మాణాలను పరిశీలిస్తూ పాఠశాల పరిపాలన అధికారిని పద్మ మాట్లాడుతూ పిల్లల్లోగల సృజనాత్మకను పెంచుకుంటూ వారి సర్వతోముఖాభివృద్ధికి పాఠశాల యాజమాన్యం అన్నివేళలా తోడ్పడుతుందని అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

ఓటింగ్ ద్వారా లీడర్ ఎన్నిక


ఎన్నికైన లీడర్లు

నవతెలంగాణ-ధర్పల్లి

మండలంలోని ధనంబండ తండా ప్రాథమికోన్నత పాఠశాలలో, బుధవారం విద్యార్థులు తమ పాఠశాలలో నాయకుడిని ఓటింగ్ ద్వారా ఎన్నుకున్నట్లు ప్రధానోపాధ్యాయులు వెంకట్ రాజారెడ్డి తెలిపారు. 3నుంచి 7 వ తరగతి విద్యార్థులు ఓటు వేసి తమ నాయకునికి ఎన్నుకోవడం జరిగిందని, నాయకులుగా గుగులోత్ మహేష్ , గుగులోత్ విఘ్నేష్ లను స్కూల్ లీడర్లుగా ఎన్నుకున్నారని తెలిపారు. వారికి ప్రధానోపాధ్యాయులు వెంకట్ రాజారెడ్డి నియామక పత్రాలను అందించారు. ఈ అరుదైన ఈవెంట్‌కు ఆలోచన చేసిన వెంకట్ రాజారెడ్డిని, సహకరించిన ఉపాధ్యాయులు రవి కుమార్, శ్రీనివాస్, నాగరాజు, ఎం.గంగాధర్, టీ గంగాధర్, స్రవంతిని సర్పంచ్ నరేందర్ అభినందించారు. పాఠశాల ఆదర్శంగా నిలవడం ఊరికే గర్వకారణం అన్నారు.

నవతెలంగాణ
నిజామాబాద్-కామారెడ్డి
గురువారం | ఫిబ్రవరి 01, 2024 | www.navatelangana.com

కాంగ్రెస్‌లో చేరిన ఎల్లారెడ్డిపల్లి సర్పంచ్ నరేష్



నవతెలంగాణ-డిచ్‌పల్లి

ఇందల్ వాయి మండలంలోని ఎల్లారెడ్డి పల్లి సర్పంచ్ గుర్రపు నరేష్, డిసిసి డెలిగేట్ సుధాకర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కర్న మోహన్, ఎన్ఎస్‌యుఐ రూరల్ కన్వీనర్ ఆశిష్ ఆధ్వర్యంలో బుధవారం నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకు ఆకర్షితులై చేరినట్లు చెప్పారు. పార్టీ అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తానని అన్నారు. కార్యక్రమంలో వెంకొల్ల రాజన్న, షారూఖ్, సుబ్బారావు, ముజహిద్, గంగారాం, అనిల్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

శాసన మండలి సభ్యున్ని కలిసిన టీఎన్జీవోఎస్ నాయకులు



నవతెలంగాణ-కంఠేశ్వర్

శాసనమండలి సభ్యులుగా ప్రమాణస్వీకారం చేసిన శుభ సందర్భంగా బొమ్మ మహేష్ కుమార్ గౌడ్‌ని జిల్లా టీఎన్జీవోస్ పక్షాన బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. కార్యక్రమంలో ఎంప్లాయిస్ జేఏసీ జిల్లా చైర్మన్ అలుక కిషన్, సలహాదారులు ఆకుల ప్రసాద్, టీఎన్జీవో జిల్లా కార్యవర్గ సభ్యులు జాఫర్ హుస్సేన్, దినేష్ బాబు, ఉమా కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

గ్రామ సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి

- ఎమ్మెల్యేకు సన్మానం



ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేత

నవతెలంగాణ-డిచ్‌పల్లి

మండల కేంద్రంలోని ఘన్పూర్ గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు కాంగ్రెస్ సీనియర్ నాయకులు డాక్టర్ షాదుల్లా, రామకృష్ణ ఆధ్వర్యంలో నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి ని బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి గ్రామంలో నెలకొన్న సమస్యలపై వినతిపత్రం అందజేశారు.గ్రామంలో కళ్యాణ మండపం, కిచెన్ షెడ్, శివాలయం ప్రహరీ గోడ నిర్మాణంకు నిధులు మంజూరు చేయాలని కోరారు. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించినట్లు డాక్టర్ శాదుల్లా తెలిపారు. ఎమ్మెల్యే కలిసిన వారిలో డాక్టర్ లింబాద్రి, రామచందర్, బాజేందర్, గణేష్ రెడ్డి, జగదీష్, రమేష్, రాజుల సాయిలు, ఆకుల గంగాధర్, తేజా తోపాటు తదితరులు ఉన్నారు.

గొల్లపల్లి గ్రామంలో విషజ్వరాలు

- మంచంపట్టిన 30మంది

నవతెలంగాణ-డిచ్‌పల్లి



విషజ్వరాల వ్యాధిన పడిన గ్రామస్తులు

డిచ్ పల్లి మండలంలోని గొల్లపల్లి గ్రామంలో 30 మందికి విష జ్వరాలు వచ్చాయని గ్రామస్తులు బుధవారం విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బర్దిపూర్ శివారులోని ఒక పత్రిక కార్యాలయం వద్ద చెరుకుంటలో ధర్మారం, బర్దిపూర్ గ్రామాలకు చెందిన చెత్త, కళ్యాణ మండపం చెత్తను వేయడం వల్లనే గొల్లపల్లి గ్రామంలో 30 మందికి పైగానే విషజ్వరాలు వచ్చాయని వారన్నారు. చేత్త వేయకుండా చర్యలు తీసుకోని విషజ్వరాలు మరింత ప్రబలకుండా చూడాలని గ్రామస్తులు కోరుతున్నారు. విషజ్వరాలు సోకిన వారిలో కొనకొల్ల సురేష్, సాకలి అనసూయ, గుడాల మనోహర్, పెద్దోళ్ల లింగం, సంఘీ రమేష్ కొడుకు, తేలు సాయమ్మ ,గుడాల మల్లవ్వ, గుడాల ప్రసాద్, మనోహర్, దొరల శ్యామ్ రావు, దొర గొల్ల రాజవ్వ తో పాటు తదితరులు ఉన్నారు.

బకాయి డబ్బుల రికవరీ

నవతెలంగాణ-ఆర్మూర్

మండలంలోని గోవింద్ పెట్ ప్రాథమిక సహకార పరపతి సంఘంలో మాజీ చైర్మన్ బకాయి పడ్డ డబ్బుల నుండి కొంత మేరకు సెల్ ఆఫీసర్ సత్యనారాయణ ద్వారా బుధవారం రికవరీ చేశారు.ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ బంటు మహిపాల్, కార్యదర్శి రమేష్ ,డైరెక్టర్లు వంశీ, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులకు సన్మానం



ఉపాధ్యాయులను సన్మానించిన ఉపాధ్యాయ బృందం

నవతెలంగాణ-ఆర్మూర్

ఆలూరు మండలంలోని దేగాం ఉన్నత పాఠశాలలో బదిలీపై వెళుతున్న పింజా రాజా గంగారం, అనురాధ, శ్రీనివాస్‌ను బుధవారం సన్మానించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గడ్డం సరోజ గంగారెడ్డి, ఎంపీటీసీ అనూష శ్రీనివాస్ గౌడ్, ప్రధానోపాధ్యాయులు బదాం మోహన్, గ్రామ అభివృద్ధి, వీడిసి ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

గుండెపోటుతో వ్యక్తి మృతి

- బస్సులో వస్తుండగా ఘటన

నవతెలంగాణ-మాక్లూర్



మండలంలోని గాలిబ్ నగర్ సమీపంలోగల నగరం పోచమ్మ మందిర సమీపంలో బస్సులో వస్తున్న వ్యక్తికి గుండె పోటు వచ్చి మృతి చెందినట్లు ప్రయాణికులు బుదవారం తెలిపారు. వివరాలు... నందిపేట్ నుంచి నిజామాబాద్ వస్తున్న ఆర్టిసి బస్సులో కూర్చున్న గుర్తు తెలియని వ్యక్తికి (65) మూర్ఛ వచ్చి కొట్టుకోవడంతో బస్సు నిలిపివేశారు. ఆయనకు జెండుబామ్ రాశారు. అంబులెన్సుకు ఫోన్ చేసి జిల్లా కేంద్ర ఆసుపత్రికి తరలించమన్నారు. మార్గ మధ్యలోనే ఆయన గుండె పోటుతో మృతి చెందినట్లు తెలిపారు. మాక్లూర్ పోలీసు స్టేషన్ వద్ద బస్సు నిలిపి కండక్టర్, డ్రైవర్ కేసు నమోదు చేశారు. మృతుడు గత పది రోజులుగా నందిపెట్ మండలంలోని పలుగుట్ట వద్ద ఉంటున్నాడని, ఆయన వివరాలు తెలియడం లేదని అన్నారు.

4న గురుకుల ప్రతిభ కళాశాల సీఓఈసెట్

నవతెలంగాణ-డిచ్‌పల్లి

తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల ప్రతిభా కళాశాలల్లో 2024 -25 సంవత్సరానికి ప్రథమ సంవత్సరం ఇంటర్మీడియె ట్ ప్రవేశానికి సంబంధిం చిన ప్రవేశ పరీక్ష (సీఓఈ సెట్) ఈ నెల 04న ఆదివారం ఉదయం 10 గంటల నుండి మధ్యా హ్నాం ఒంటిగంట వరకు జరుగుతుందని ఆ సంస్థ ప్రాంతీయ సమన్వయాది కారిణి కె. అలివేలు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలిపారు. నిజామాబాద్ జిల్లాలో డిచ్ పల్లి మండలం లోని ధర్మారం-బి, కంజర, ఆర్మూర్, డిచ్ పల్లి మండలం లోని సుద్దపల్లి, పోచంపాడ్, నవీపేట్, కామారెడ్డి జిల్లాలోని ఎల్లారెడ్డి, భిక్నూర్, దోమకొండ, తాడ్వాయి, తాడ్కోల్, కొయ్యగుట్ట, తక్కడపల్లి, పెద్దకొడప్‌గల్, కామారెడ్డి డిగ్రీ కళాశాల, పెద్ద ఎక్లార, బాన్సువాడ, బొర్లాం, నిర్మల్ జిల్లాలోని ముధోల్, లెఫ్ట్ పోచంపాడ్, జామ్, కడెం, భైంసాలో నిర్వహించబడుతుందని పేర్కొన్నారు.

దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల హాల్ టికెట్లు అంతర్జాలంలో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. అభ్యర్థులు www.tswreis.ac.in వెబ్ సైట్ ల ద్వారా అంతర్జాలం నుండి హాల్ టికెట్ లు ముందుగానే డౌన్ లోడ్ చేసుకొని ప్రవేశ పరీక్షకు సకాలంలో హాజరుకావలని సూచించారు. పరీక్ష సమయానికి గంట ముందుగా పరీక్షాకేంద్రానికి అభ్యర్థులు చేరుకోవాలని పేర్కొన్నారు. పరీక్షాకేంద్రాలను గుర్తిచడంలో ఏవైనా ఇబ్బందులుంటే, హాల్ టికెట్‌లో ముద్రించిన ముఖ్య పర్యవేక్షకుని ఫోన్ నెంబర్‌కు ఫోన్ చేసి సమాచారం పొందవచ్చని వివరించారు.



వినతి పత్రం అందజేస్తున్న ఏఐఎస్ఎఫ్ నాయకులు

కమర్షియల్ బిల్డింగ్‌లో నడిపిస్తున్న
పాఠశాల గుర్తింపును రద్దు చేయాలి

- ఏఐఎస్ఎఫ్ నిజామాబాద్ జిల్లా కార్యదర్శి రఘురాం

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

కమర్షియల్ బిల్డింగ్‌లో నడిపిస్తున్న పాఠశాల గుర్తింపును రద్దు చేయాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) నిజా మాబాద్ జిల్లా సమితి ఆధ్వర్యంలో బుధవా రం జిల్లా విద్యాశాఖ అధికారి దుర్గా ప్రసాద్ కు వినతి పత్రం అందజేశారు. ఇంటిగ్రల్, లయోలా, మాతృశ్రీ పాఠశాలలు కమర్షియల్ బిల్డింగ్‌లో నడుపుతున్నారని అన్నారు. అదేవిధంగా రోడ్ సైడ్ వెహికల్ పొల్యూషన్ ద్వారా విద్యార్థులకు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, దాంతోపాటు కనీస నిబంధనలు పాటించడం లేదని తెలిపారు. ప్లేగ్రౌండ్స్ ,క్వాలిఫైడ్ టీచర్ లేరని, విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు కల్పించడంలో ఈ పాఠశాల యజమాన్యం విఫలమైందని అన్నారు. వేల రూపాయలు ఫీజులు వసూలు చేస్తూ నాణ్యమైన విద్య అందించకపోవడం సిగ్గుచేటని తెలిపారు. కమర్షియల్ బిల్డింగ్ లో పాఠశాలలు నడుపుతున్న విద్యాశాఖ అధికారులకు తెలిసిన పట్టించుకోకపోవడం సిగ్గుచేటని అన్నారు. వెంటనే ఈ పాఠశాల గుర్తింపును రద్దు చేయాలి డిమాండ్ చేశారు. విద్యాశాఖ అధికారులు స్పందించకపోతే ఆందోళన చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నగర సహాయ కార్యదర్శి నవీన్ కృష్ణ నాయకులు భాస్కర్ సుధాకర్ పాల్గొన్నారు.

సర్పంచులకు సన్మానం



సర్పంచ్‌ను సన్మానిస్తున్న పలువురు

నవతెలంగాణ - మాక్లూర్

మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ అశోక్ కుమార్‌కు గ్రామ యువకులు బుధవారం సన్మానం చేశారు. ఐదు సంవత్సరాలు గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపి, అందరి మన్ననలు పొందారాని గ్రామస్తులు అభినందించారు. కార్యక్రమంలో మాజీ గ్రామ కమిటీ అధ్యక్షులు ప్రసాద్ గౌడ్, గ్రామ కమిటీ ఉపాధ్యక్షులు ఉ. నరేష్, యువకులు ఎస్. అనిల్, రవి గౌడ్, కళ్యాణ్, ప్రసాద్, ఉరాడి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

వేములపల్లి కిరణ్ కుమార్ చిత్రపటానికి నివాళి



మాట్లాడుతున్న నాయకులు

నవతెలంగాణ-ధర్పల్లి

ప్రగతిశీల యువజన సంఘం నిజామాబాద్ జిల్లా తొలి కన్వీనర్ కామ్రేడ్ వేములపల్లి కిరణ్ కుమార్ 33 వర్ధంతిని మండల ని రేకులపల్లి గ్రామంలో బుధవా రం ఏఐకెఎంఎస్ ఆర్మూర్ డివిజన్ ప్రధాన కార్యదర్శి పిట్ల కరల్ మర్క్స్ జెండా ఆవిష్కరించి కిరణ్ కుమార్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళ్ల అర్పించారు. యువజనలను కూడగట్టి యువజన సంఘాలు ఏర్పాటు చేసి యువత చెడు వ్యసనాలకు గురికాకుండా జిల్లాలో బలమైన ఉద్యమాన్ని నిర్మించారని తెలిపారు. కాజమోహినుద్దిను మాట్లాడుతూ నిజాంబాద్ జిల్లాలో సింగిల్ నెంబర్ లాటరీ వ్యతిరేకంగా పోరాడి విజయం సాధించారన్నారు. కార్యక్రమంలో పీవైఎల్ మండల నాయకులు సాయికుమార్జా,జా కీర్, నర్సయ్య, శివరాజ్, రాములు,నరస గౌడ్, గంగాధర్, దేవదాస్, గంగారం,గంగాధర్, జగన్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

కమలాపూర్ పాఠశాలకు టీవీ, డెస్క్ బెంచీల వితరణ



పాఠశాలకు టీవీ అందజేత

నవతెలంగాణ- నవీపేట్

మండలంలోని కమలాపూర్ పాఠశాలలకు టీవీ, డెస్క్ బెంచ్‌లతోపాటు విద్యార్థులకు మెరిట్ స్కాలర్షిప్లను బుధవారం అందించారు. కమలాపూర్ యుపిఎస్ పాఠశాలలో ప్రథమ, ద్వితీయ శ్రేణి పొందిన నలుగురు విద్యార్థులకు మెరిట్ స్కాలర్‌షిప్‌లను ఏకలవ్య ఇంజనీరింగ్ వర్క్స్ బి.వి.రమనరెడ్డి అందించగా కొందరు గ్రామస్తులు కలిసి ఒక టీవీ, ప్రైమరీ పాఠశాలకు 4 డెస్క్ బెంచీలు, నోటుబుక్కులు, పెన్నులను పంపిణీ చేశారు.

కార్యక్రమంలో సర్పంచ్ సూరవ్వ బాబు, ఉపసర్పంచ్ రమేష్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు రవికుమార్, హన్మారెడ్డి, దాతలు వెంకటరామిరెడ్డి, రామకృష్ణారెడ్డి, నారాయణరెడ్డి, సుదర్శన్ రెడ్డి, సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న దృశ్యం

అలరించిన వీడ్కోలు సమావేశం

నవతెలంగాణ-బాల్కొండ

మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఫేర్వెల్ డే బుధవారం ఘనంగా నిర్వహించారు. కళాశాలలో చదువుతున్న జూనియర్ విద్యార్థులు సీనియర్ విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు పలికారు .ఈ సందర్భంగా కళాశాలలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థిని, విద్యార్థులు చేసిన నృత్య ప్రదర్శన అలరించింది . అనంతరం ప్రిన్సిపాల్ చిన్నయ్య మాట్లాడుతూ చక్కగా చదువుకొని మంచి ఉత్తీర్ణత సాధించాలని తల్లిదండ్రులకు, కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం సిబ్బంది పాల్గొన్నారు.



వరి పంటను పరిశీలిస్తున్న వ్యవసాయాధికారులు

వరి పంటలు పరిశీలన

నవతెలంగాణ-ఏర్గట్ల

మండలంలోని బట్టాపూర్, గుమ్మిర్యాల్ గ్రామాల్లో వరి పంటలను మండల వ్యవసాయాధికారి అబ్దుల్ మాలిక్ పరిశీలించారు. యాసంగి వరిలో ఉధృతం అవుతున్న కాండం తొలిచే పురుగు, యాజమాన్య పద్ధతులను గురించి రైతులకు తగు సలహాలు, సూచనలు అందజేశారు. ప్రస్తుతం వరి పైర్లు యాసంగిలో నారుమడి, పిలక దశల్లో కాండం తొలిచే పురుగు, రెక్కల పురుగుల ఉధృతి అధికంగా ఉందని, వాటిని నివారించుకోవాలని అన్నారు. మొగి పురుగు నివారణకు సిఫారసు చేయబడని 10 జీ, సేంద్రీయ గుళికలను యూరియాతో కలిపి వేయడం వల్ల ఎలాంటి ప్రయోజనం ఉండదని రైతు సోదరులు గమనించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏఈఓ. సాయి సచిన్,రైతులు పాల్గొన్నారు.

ప్రత్యేక అధికారులతో సమావేశం



మాట్లాడుతున్న ఎంపీపీవో

నవతెలంగాణ-ధర్పల్లి

బుధవారంతో పంచాయతీల్లో సర్పంచుల పాలన ముగిసిన సందర్భంగా ఎంపిడిఓ లక్ష్మణ్ అధ్యక్షతన మండలంలోని అన్ని పంచాయతీల కార్యదర్శులతో పాటు అధికారుల ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా పంచాయతీ అధికారాల అంశాలపై అలాగే ప్లాంటేషన్, శానిటేషన్, పన్నులు, విద్యుత్ తదితర అంశాలపై సంబంధిత అధికారులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంపిఓ రాజేష్, మండలంలోని కార్యదర్శులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



ఆర్థిక సాయం అందజేత

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి/ఆర్మూర్

వేల్పూర్ మండలం కోమన్ పల్లి గ్రామానికి చెందిన పారిశుద్ధ్య కార్మికుడు దుమ్మల గంగారం ఇటీవల గుండెపోటుతో మరణించారు. ఈ విషయాన్ని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ దృష్టికి తీసుకురావడంతో ఆ పేద కుటుంబానికి ముత్యాల సునీల్ కుమార్ రూ. 10వేల ఆర్థిక సహాయాన్ని పంపించారు. బుధవారం కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఆ ఆర్థిక సహాయాన్ని మృతుడి కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గడ్డం నర్సారెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి దామోదర్ గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షులు నారాయణ, మండల ఎస్సి సెల్ అధ్యక్షులు ప్రవీణ్, చరణ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.